TIMES OF VARTHA (24-02-24)RR_times of varha main (13-2).qxd 2/24/2024 6:16 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శనివారం, 24 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 230 | పేజీలు 09 | వెల : 6/-


# 27నే మరో 2 గ్యారంటీలు

- మేడారం జాతరపై కేంద్రం వివక్ష
- కుంభమేళా తరహాలో మహాజాతరను గౌరవించాలి
- అక్కడ ఇచ్చినట్లే ఇక్కడా నిధులు ఇవ్వాల్సిందే
- ఉత్తర,దక్షిణ రాష్ట్రాల మధ్య వివక్ష సరికాదు
- మేడారంను ప్రధాని మోడీ, అమిత్ షాలు దర్శించాలి
- అమ్మవార్లను తృణీకరించడం వల్లనే కెసిఆర్ ఓడిపోయారు
- 27న కాంగ్రెస్ నేత ప్రియాంక చేతులమీదుగా రెండు గ్యారెంటీలు
- మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న సిఎం రేవంత్



ములుగు,ఫిబ్రవరి23 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీల్లో మరో రెండింటి అమలుకు ముహూర్తం ఖరారైంది. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యారంటీలను 27న సాయంత్రం ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ పథకాల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీ హాజరవుతారని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం వెళ్లి సమ్మక్క- సారలమ్మలను రేవంత్ దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను కోరుకున్నట్లు వెల్లడించారు. మేడారం మహాజాతరపై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రి సీతక్క కృషితో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పండుగగా మేడారం జాతరను ప్రకటించారని గుర్తుచేశారు. కుంభమేళాను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించినప్పుడు.. సమ్మక్క- సారలమ్మ జాతరను గుర్తిస్తే తప్పేంటి అని నిలదీశారు.

మిగతా 8లో..

# ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు

- కేసులో ఇదితురాలిగా ఎమ్మెల్సీ కవిత
- 26న విచారణకు రావాలని సిబిఐ నోటీసులు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి23 : ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు తిరిగింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా సీబీఐ చేర్చింది. ఈ మేరకు కవితకు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌తో పాటు కవితను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉందని సీబీఐ వర్గాలు అంటున్నాయి. ఇదే కేసుల ఇప్పటికే కవితను మూడుసార్లు సీబీఐ ప్రశ్నించింది. 2022లో ఇదే కేసులో సీబీఐ ప్రశ్నించింది. లిక్కర్ కేసులో నిందితురాలిగా సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసింది. గతంలో ఇచ్చిన నోటీసులను సవరిస్తూ తాజాగా మరోసారి సీబీఐ నోటీసులిచ్చింది. దర్యాప్తు తర్వాత కవితను నిందితురాలిగా సీబీఐ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. న్యాయమూర్తి

మిగతా 8లో..

# గొర్రెల పంపిణీలో గోల్‌మాల్


- పత్రాల మాయంలో తలసాని పిఎ హస్తం
- టీపీసీసీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్



హైదరాబాద్,ఫిబ్రవరి23 : గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొర్రెల పంపకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని టీపీసీసీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాగ్ నివేదికలో గత కేసీఆర్ ప్రభుత్వ అక్రమాలు పూర్తిగా బయటపడ్డాయని అన్నారు. గొర్రెలు పంపిణీ చేసిన వాహనాల రిజిస్ట్రేషన్స్ నెంబర్లు చూస్తే ఆశ్చర్యం వేస్తోందన్నారు. రూ.142 కోట్ల విలువైన గొర్రెల వివరాలు లెక్కలు లేవని చెప్పారు. గొర్రెల పంపకాలపై సమగ్ర విచారణ జరగాలని అన్నారు. డిసెంబర్ 10వ తేదీన మాసబ్ ట్యాంక్‌లోని ఎనిమల్ హజీబెండరీ ఆఫీస్ నుంచి పత్రాలు దొంగతనం చేశారని తెలిపారు. ఇందులో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పీఏ హస్తం ఉన్నట్టు పత్రికల్లో వార్తలు వచ్చాయని అన్నారు. ఇప్పుడు కేవలం నలుగురు అధికారులను బాధ్యులను చేసి ప్రభుత్వం ఊరుకుంటే అసలు దోషులు బయటపడరని అన్నారు. తప్పు చేసిన అందరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. చేపల పంపిణీలలో కూడా అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. గొర్రెలు, చేపల పంపిణీలపై లెక్కలు తేల్చాలని ప్రభుత్వాన్ని కోరారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌పై కూడా వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం విచారణ జరపాలని నిరంజన్ డిమాండ్ చేశారు.

# మరో ఘోర రోడ్డు ప్రమాదం

- ఓఆర్ఆర్‌పై రెయిలింగ్‌ను ఢీకొన్న కారు
- యువ ఎమ్మెల్యే లాస్యనందిత మృత్యువాత
- వరుస ప్రమాదాలను తట్టుకున్నా వెన్నాడినమృత్యువు
- సిఎ రేవంత్, మాజీ సిఎంకెసిఆర్ తదితరుల తీవ్ర దిగ్భ్రాంతి





హైదరాబాద్,ఫిబ్రవరి23 : మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓయువ మహిళానేత ప్రమాదంలో దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలను ఎదుర్కొంటూ వచ్చిన ఆమెను మృత్యువు జయిస్తూ వచ్చారు. చివరకు మృత్యువే జయించింది. కారు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత కన్నుమేశారు. ఎన్నో ఆశలతో తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని అసెంబ్లీలో అడుగు పెట్టిన ఆమెను మృత్యువు నిలనీయలేదు. నీవెంటే నేను అంటూ వెంటాడి చంపింది. చివరకు ఏడాదిలోపే తండ్రి దగ్గరకు లాస్య నందిత చేరుకున్నారు. ఇక వివరాల్లోకి వెళితే.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత(37) శుక్రవారం తెల్లవారుజామున జరిగిన కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు పటాన్‌చెరు ఓఆర్ఆర్ వద్ద ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె పీఏ ఆకాశ్, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఎమ్మెల్యే భౌతిక కాయాన్ని పటాన్‌చెరు ఆస్పత్రికి తరలించారు. ఇటీవల ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలిసిందే. నల్గొండలో భారాస బహిరంగసభకు హాజరై తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి సమీపంలోని చెర్లపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారును ఆటో ఢీకొట్టింది. ఇంతలోనే మరో రోడ్డు ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోయారు. గత ఏడాది డిసెంబర్‌లో సికింద్రాబాద్‌లో ఓ కార్యక్రమానికి వెళ్లిన లాస్య లిఫ్టులో ఇరుక్కుపోయిన సంగతి తెలిసిందే. ఓవర్‌లోడ్ కారణంగా లిఫ్ట్ కిందకి పడిపోవడంతో అందులో చిక్కుకుపోయారు. ఇలా వరుస ప్రమాదాలు వెన్నాడినా బతికిబయటపడ్డారు. చివరకు జరిగిన ప్రమాదంలో ప్రాణాలు దక్కించుకోలేక పోయారు. దివంగత నేత సాయన్న కుమార్తె లాస్య నందిత. గతేడాది ఫిబ్రవరి 19న సాయన్న మృతి చెందారు. ఏడాది కాలంలోనే తండ్రి, కూతురు మృతి చెందడం.. ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. 1987లో హైదరాబాద్‌లో జన్మించిన లాస్య నందిత.. కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశారు. 2015లో రాజకీయాల్లోకి వచ్చారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2016లో సాయన్నతోపాటు భారాసలో చేరారు. 2016-20 మధ్య కవాడిగూడ కార్పొరేటర్‌గా పనిచేశారు. 2021 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కవాడిగూడ నుంచి ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల్లో కంటోన్మెంట్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. భాజపా అభ్యర్థిపై 17 వేల ఓట్ల

మిగతా 8లో..

# మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్

- గద్దెల వద్ద కేంద్రమంత్రి ముండాతో కలసి పూజలు
- నిలువెత్తు బంగారం సమర్పణ



ములుగు,ఫిబ్రవరి23 : మేడారం సమక్క - సారమ్మ మహా జాతర వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే పెద్దసంఖ్యలో భక్తులు మేడారంకు చేరుకుని మొక్కులు

మిగతా 8లో..

# మల్లు రవి సంచలన నిర్ణయం

## ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధికి రాజీనామా



హైదరాబాద్,ఫిబ్రవరి23 : టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను సీఎం రేవంత్ రెడ్డికి మల్లురవి పంపించారు. తన రాజీనామాను ఆమోదిస్తారా లేక ఆమోదించకుండానే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటిస్తారా అనేది సీఎం రేవంత్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉండనున్నది.

# సిద్దిపేట, జనగామ కలెక్టర్ల బదిలీ

## పలువురు ఐఎఎస్‌లకు స్థానచలనం

హైదరాబాద్,ఫిబ్రవరి23 : తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. తాజాగా ఐదుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బదిలీ అయ్యారు. ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. సిద్దిపేట కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి నియా మకం అయ్యారు. జనగామ కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్ నియామకం అయ్యారు. జనగామ కలెక్టర్ శివలింగయ్యను జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిగా

మిగతా 8లో..

# ఎన్నికల ఏర్పాట్లలో ఇసి అధికారుల బిజీ

- పలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న అధికారుల బృందం
- 13 వరకు కొనసాగనున్న అధికారుల పర్యటన
- ఆ తరవాతే ఎన్నికల నోటిఫికేషన్‌కు ఛాన్స్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23 : లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లలో కేంద్ర ఎన్నికల సంఘం బిజీగా ఉంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం అధికారులు పర్యటిస్తున్నారు. ఆయా చోట్ల ఎన్నికలు నిర్వహించేందుకు పరిస్థితులను అంచనా వేస్తున్నారు. తగువిధంగా సూచనలు చేస్తున్నారు. పలువురు అధికారులను బదిలీ చయిస్తున్నారు. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో అధికారులు పర్యటిస్తున్నారు. తర్వాత ఉత్తర ప్రదేశ్ , జమ్ము కశ్మీర్‌లో పర్యటిస్తారు. అన్ని రాష్ట్రాల్లో అధికారుల పర్యటన మార్చి 13వ తేదీ లోపు ముగియనుంది.

మిగతా 8లో..

## పద్మావతి గోదాసమేత అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజారోహణం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామసరిహద్దు,గుత్ప ఎక్స్ రోడ్డువద్దగల,శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయ పుష్కర బ్రహ్మోత్సవాల సందర్భముగా,శుక్రవారం ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు.ఉదయం 8 గంటలకు నుండి సభాప్రార్థన,శ్రీ విశ్వక్సేన ఆరాధన,పుణ్యావచనము,సూర్యకాంత శిలాజాగ్నిప్రతిష్ట, యాగశాల ప్రవేశం,అగ్నిప్రతిష్ట,శాంతి పాఠం,వేదాదివిన్నపములు,మూర్తికుంభ ఆరాధన, చతుస్థానార్చన,వైణతేయ ఇష్టి,పూర్ణహుతి,ధ్వజారోహణం,బలిహరణ,నివేదన,నీరాజనం కార్యక్రమ జరిగింది. మధ్యాహ్నం 230 నుండి 3 30 వరకు లంబాడీ, కోయజానపద నృత్యాలు నిర్వహించారు.సాయంత్రం.5. 30 నిమిషాలనుడి విష్ణుసహస్రణామ స్తోత్ర పారాయణం, శ్రీ విశ్వేక్సన ఆరాధన,పుణ్యహవాచన, భేరి తాడన దేవతఆహ్వానము, సామూహికలక్ష్మి నారాయణ కుంకుమార్చన,పల్లకి సేవ,హంసవాహనాము,యాగశాలార్చనలు,పూర్ణహుతి,నివేదన,నీరాజనం, నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమములో ప్రజలు పాల్గొని స్వామి దర్శనం పొందారు.

# ఎడపల్లిలో బీజేపీ విస్తృత స్థాయి సమావేశం

### పాల్గొన్న ఎంపీ అరవింద్...
### ఎమ్మెల్సీ కవితపై హాట్ కామెంట్స్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎమ్మెల్సీ కవిత మాదిరి తాను కమిషన్ల కు కక్కుర్తి పడే వ్యక్తిని కానని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి హాట్ కామెంట్స్ చేశారు.ఎడపల్లి మండలకేంద్రంలోనీ సరయు కన్వెన్షన్ హాలులో శుక్రవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ హాజరు అయ్యారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... కవిత మాదిరి తాను కమీషన్లకు కక్కుర్తి పడే వ్యక్తిని కాదని, బిఆరెస్ గెలిచిన వంద రోజుల్లో ఎన్ ఎస్ ఎఫ్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని మాట ఇచ్చి తప్పిందని అన్నారు. దేశ వ్యాప్తంగా మూతపడ్డ 53 చక్కెర కర్మాగారాలను తెరిపించడం సాధ్యమైంది ఒక్క భారతీయ జనతా పార్టీతోనే అని బోధన్ చక్కెర కర్మాగారాన్ని కూడా భారతీయ జనతా పార్టీ పునరుద్ధరిస్తుందని అన్నారు. త్వరలోనే బోధన్ లో అతి పెద్ద రైల్వే జంక్షన్ ఏర్పాటు చేస్తామని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్ కా సత్ సబ్ కా వికాస్, వికసిత్ భారత్, బెటి బచావో భేటీ పడవో, ఉజ్వల యోజన, అయుష్మాన్ భారత్,సుకన్య యోజన, ముద్ర లోన్స్ వంటి అనేక సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందారని అన్నారు.కొన్ని ప్రతిపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వం సహాయం లేకుండా తమ ప్రభుత్వమే అన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ నీ గెలిపించాలని ప్రజలు ఇప్పటికే డిసైడ్ అయ్యి ఉన్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఒక కార్యకర్త పార్టీ పటిష్టత కోసం పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.జరగబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీని గెలిపించేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు.పార్టీ కోసం పనిచేసే వారికే పార్టీ టికెట్ దక్కుతుందని అన్నారు. మోదీకి జితావో దేశ్ కి బచావో అనే నినాదంతో ముందుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెడపాటి ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, నాయకులు నర్సింహా రెడ్డి,సుధాకర్ చారి,అసెంబ్లీ కన్వీనర్ కురెల్ల శ్రీధర్, ఎడపల్లి మండల అధ్యక్షుడు కోలా ఇంద్రకరణ్, రెంజల్ జడ్పీటిసి మేక విజయ సంతోష్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు సురేష్, నాయకులు బూత్ స్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన కార్యక్రమాలతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు

### నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిత్యం మనం నివసించే పలు ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయని, వాటిని నివారించడంలో అగ్నిమాపక శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలతో కొంతమేరకు నివారించవచ్చు అని నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు సూచించారు. ప్రతి శుక్రవారం జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ లో గల ఎల్విఆర్ గోడౌన్ లో అగ్నిమాపక సిబ్బందితో కలిసి ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధారణంగా గ్యాస్ సిలిండర్ లీకేజీ ద్వారా సంభవించే ఫైర్ ను సులువుగా నివారించే పద్ధతులను ఆయన ప్రయోగాత్మకంగా సూచించారు. ఏకధాటిగా వచ్చే ఆ ఫైర్ ను బకెట్ ద్వారా కానీ లేదా తడిసిన దుప్పటి లేదా ఇతర కాటన్ కు సంబంధించిన దాని ద్వారా కానీ అగ్ని ని ఆర్పవచ్చని తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ ద్వారా సంభవించే అగ్ని ప్రమాదాలను ఇసుక ద్వారా కానీ లేదా పిండి చల్లి కానీ ఆ మంటలను ఆర్పవచ్చని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ మంటలను ఆర్పేందుకు నీటిని చల్లే పొరపాటు చేయవద్దని తెలిపారు. ఎందుకంటే నీటి ద్వారా కరెంట్ షాక్ కు గురి అయ్యే ప్రమాదం ఉంటుందని దీని ద్వారా ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా మన వంట గదిలో గ్యాస్ లీకేజీ కి సంబంధించి మహిళలు ఎంతో ఆందోళన చెందుతున్నారని, ఇందులో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలుపుతూ పలు చిట్కాలను సూచించారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్విఆర్ యజమాని శివప్రసాద్, అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్ మధు, డ్రైవర్ ప్రశాంత్, ఫైర్ మెన్ లు ప్రశాంత్ గౌడ్, సురేష్, ఎల్ వి ఆర్ గోడౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో వ్యక్తిపై కర్రలతో దాడి తీవ్ర గాయాలు

### మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్ కి తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల కేంద్రంలో పాత కక్షలతో దాడి వ్యక్తికి తీవ్ర గాయాలు వల్లపు పరమేష్‌పై కర్రలతో దాడి చేయడంతో తలపై తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలింపు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మద్దిరాల ఎస్సై మధు నాయుడు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## మాత రాజ్యలక్ష్మి మందాజీకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే ధనపాల్

### హాజరైన జిల్లా అధ్యక్షుడు కుల చారి దినేష్ కుమార్, ఇతర నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు, భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు బుల్లెట్ బైక్ యాత్రలో భాగంగా మాత రాజ్యలక్ష్మి మందజీ నిజామాబాద్ నగరానికి చేరుకున్న సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఆమెకు ఘన స్వాగతం పలికారు. దేశం కోసం, మోడీ ధర్మం కోసం, బిజెపి ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే సంకల్పంతో 12న తమిళనాడు మధురై నుంచి బుల్లెట్ బండి పై ఆమె యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర పూర్తిగా 65 రోజులు,15 రాష్ట్రాలు, 21000 కిలోమీటర్లు ఉంటుందని, 18 ఏప్రిల్ ఢిల్లీ వరకు కొనసాగుతుందని మాత రాజ్యలక్ష్మి తెలియ జేసారు. ఈ సందర్భంగా ఇందూర్ నగరానికి చేరుకున్న మాతాజీ ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం వారికీ మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశమంతా, పార్టీలకు అతీతంగా అందరూ మోడీ సర్కార్ రావాలని కోరుకుంటున్నారని, భారతదేశన్ని విశ్వ గురువుగా నెలబెట్టే సత్తా కేవలం మోడీకి, బిజెపి పార్టీకే ఉందని, మోడీ నాయకత్వం కోసం బిజెపికి ఓటు వేస్తే దేశానికి, మన ధర్మానికి ఓటు వేసినట్లే అని అన్నారు. కేంద్రంలో మరో సారి మోడీ సర్కార్ కోసం మాత రాజ్యలక్ష్మి మందజీ తలపెట్టిన బుల్లెట్ యాత్ర విజయవంతంగా సాగాలని, మాతజీ గురించి మాట్లాడుతు వారు సుప్రీం కోర్ట్ న్యాయవాదులుగా ఉంటు ప్రపంచ గిన్నిస్ బుక్ రికార్డు సాధించి ఒక సాధ్విగా దేశానికి సేవచేస్తూ, దేశం ధర్మ మార్గంలో నడవాలంటే కేవలం నరేద్రమోడీ బిజెపి తోనే సాధ్యం అని నమ్మి ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి యాత్ర నిర్వహిస్తున్న వారికీ, వారి బృందానికి ప్రతేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరి ఆకాంక్ష అయిన మోడీ సర్కార్ కేంద్రంలో తప్పకుండ వస్తుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, సుప్రీం కోర్ట్ న్యాయవాదులు గురుజీ ఆనంద్ బట్టికిరి, హరీష్ రెడ్డి, భాస్కర్, కిరణ్, రోషన్ లాల్ భోర, అల్లాడి రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర క్రియాశీలకం

### నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
### ప్రశాంత వాతావరణంలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలి
### ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తితే సెక్టోరల్ అధికారులు వెంటనే స్పందించి సమకూర్చాలి
### ఎన్నికల షెడ్యూల్ వెలువడిన మూడు రోజుల్లోపు తుది నివేదిక అందించాలి
### సెక్టోరల్ అధికారుల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం ఎన్నికల సెక్టోరల్ అధికారులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సెక్టోరల్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, పరిశీలించాల్సిన విషయాలపై అంశాల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధుల గురించి తెలియజేస్తూ రూపొందించిన హ్యాండ్ బుక్ ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., క్షేత్రస్థాయిలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో నెలకొని ఉన్న పరిస్థితులను ముందుగానే గమనిస్తూ, ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారుల దృష్టికి తేవాలని సెక్టోరల్ అధికారులకు సూచించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా ఒకరిద్దరు మినహాయిస్తే సెక్టోరల్ అధికారులు అందరూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని అన్నారు. ప్రస్తుతం కూడా అదే స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా పని చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని హితవు పలికారు. ఇదివరకు పని చేసాం కదా అనే భావనతో విధులను ఎంతమాత్రం తేలికగా తీసుకోకూడదని, ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జాగ్రత్తలు సూచించారు. ఎవరైనా విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శిస్తూ నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఏ చిన్న అనుమానానికి సైతం అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికలతో ముడిపడిన విధులు అయినందున తప్పిదాలకు ఆస్కారం కల్పిస్తే, ఎలక్షన్ కమిషన్ చేపట్టే చర్యలకు గురి కావాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా ఈ.వీ.ఎంల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, పక్కాగా నిబంధనలు పాటించాలని అన్నారు. మాక్ పోల్, పోలింగ్ ప్రక్రియల సందర్భంగా ఎక్కడైనా ఈ.వీ.ఎం లలో సాంకేతిక సమస్య తలెత్తితే, సెక్టోరల్ అధికారులు వెంటనే స్పందించి తమ వద్ద రిజర్వ్ లో ఉంచిన యూనిట్లను సమకూర్చాలని సూచించారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని వెంట వెంట ఎన్ కోర్ యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో తాజా స్థితిగతులలో పాటు, గత ఎన్నికల్లో చోటుచేసుకున్న సంఘటనలు, వివిధ అంశాల ప్రాతిపదికన సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నిర్ణీత గడువులోపు పూర్తి వివరాలతో ప్రాథమిక నివేదికను సహాయ రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన మీదట మూడు రోజుల్లోపు తుది నివేదికను అందించాల్సి ఉంటుందన్నారు. ప్రధానంగా ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకోకుండా నిలువరించే వారిని, అదేవిధంగా ఓటర్లను ప్రభావితం చేసే వారిపై నిఘా పెట్టి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని సూచించారు. అలాంటి పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక జాబితాలో చేరిస్తే, పోలీసుల సహాయంతో జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

### ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై కట్టుదిట్టమైన నిఘా ఉంచాలి.. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ.., ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేసేలా నగదు, మద్యం, మత్తు పదార్థాలు, ఇతర సామాగ్రిని పంపిణీ చేసే అవకాశాలు ఉన్నందున, కట్టుదిట్టమైన నిఘా ఉంచాలన్నారు. క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రాంతాలను సందర్శిస్తూ, స్థానికులతో క్రమం తప్పకుండా భేటీలు నిర్వహించడం ద్వారా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవచ్చని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేలా గట్టి పోలీస్ బందోబస్తుతో భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు సిబ్బంది, సాయుధ బలగాలను మోహరిస్తామని అన్నారు. శిక్షణ తరగతుల్లో జిల్లా ఉప ఎన్నికల అధికారిని కృష్ణవేణి, ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్, ఏ.ఆర్.ఈ.ఓలు, సెక్టోరల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలి

### పనుల పురోగతిపై అధికారులను ఆదేశించిన మేయర్ నీతు కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు ప్రస్తావించిన సమస్యలపై నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలోని మేయర్ చాంబర్లో అధికారులతో సమావేశం అయ్యారు. తాజాగా జరిగిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు ప్రస్తావించిన సమస్యలపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించి సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని, పనుల పురోగతిపై ఆధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ మురళి మనోహర్ రెడ్డి, డీసీపీ శ్యామ కుమార్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ శంకర్, ఎలక్ట్రిసిటీ డి.ఈలు రాజశేఖర్, వీరేశం, చంద్ర శేఖర్, మున్సిపల్ డి. ఈలు ఆనంద్ సాగర్, ముస్తాక్ అహ్మద్, రెవిన్యూ ఆఫీసర్ నరేందర్, ఎం.హెచ్.ఓ సాజిద్ అలీ, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీలో తృతీయ స్థానం ట్రోఫీ అందుకున్న జిల్లా బాలికలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు తృతీయ స్థానం దక్కించుకొని ట్రోఫీని అందుకున్నారు. ఇటీవల సూర్యాపేటలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో భాగంగా ప్రీ క్వార్టర్ ఫైనల్స్ లో మెదక్ జట్టును ఓడించి క్వార్టర్ ఫైనల్ కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్ లో జనగామ జట్టును ఓడించి సెమీఫైనల్ కు చేరింది. సెమీ ఫైనల్ మ్యాచ్ లో మ్యాచ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టుతో తలపడింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో భద్రాద్రి జట్టు 56 పాయింట్లు సాధించగా నిజామాబాద్ జిల్లా జట్టు 44 పాయింట్లతో వెనకంజలో నిలిచి ఓటమి చవిచూసింది. దీంతో టోర్నీ నిర్వహణ కమిటీ నిర్ణయం మేరకు నిజామాబాద్ జిల్లా జట్టుకు, అదే విధంగా నల్గొండ జిల్లా జట్టుకు తృతీయ స్థానాన్ని ప్రకటించింది. ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కబడి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను బహుకరించారు. రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించి తృతీయ స్థానం దక్కించుకున్న జిల్లా బాలికల జట్టుకు ఎడపల్లిలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జ్యోతి కోచ్ కం మేనేజర్ గా వ్యవహరించారు. అదేవిధంగా సారంగాపూర్ హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న అనురాధ రెఫరీగా వ్యవహరించారు. జిల్లా జట్టు బాలికలు రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించడం పట్ల జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంద్యాల లింగయ్య, సంఘ బాధ్యులు సాయ గౌడ్, సురేందర్, ఎం. వి. సుబ్బారావు, గంగాధర్, జైడీ రాజ్ కుమార్ (రాజేశ్వర్), మట్ట రాజేందర్, తదితరులు జిల్లా జట్టు సభ్యులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

TIMES OF VARTHA (24-02-24)RR_times of varha main (13-2).qxd 2/24/2024 6:17 AM Page 3



# 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

**70 కేంద్రాల్లో పరీక్షలు వ్రాయనున్న 36,578 మంది విద్యార్థులు.**

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి రవిబాబు**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం




ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి రవిబాబు చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల నిర్వహణపై శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్, మంచి నీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలును పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటె తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలాచర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాలవద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.జిల్లాలో ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 36,578 మంది పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకోసం 70 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. సి.సి.కేమేరా నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్, దుర్వినియోగా లకు అవకాశం ఇవ్వకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. అధికారులకు ఇచ్చిన బుక్ లెట్ లోని మార్గదర్శకాలను ఖచితంగా పాటిస్తూ విద్యార్థులకు నిర్దారిత సమయంలో ప్రశ్ననా పత్రాలు, జవాబు పత్రాలు అందించాలని, వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలేటర్ సంతకం చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలని, ఉదయం 9.00 గంటల తరువాత పరీక్షా కేంద్రానికి అనుమతించారాదని స్పష్టం చేశారు.స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని అన్నారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయన్నారు. జవాబుపత్రాలను క్లోస్డ్ కంటైనెర్ లో తరలించేలా చూడాలని తపాలా శాఖకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలనీ రెవెన్యూ, పోలీస్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో హైపవర్ కమిటీ డాక్టర్ కి. శ్రీనివాసరావు, మెంబెర్స్ వెంకటేశ్వరరావు, సింహాచలం, వీరభద్రం చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాపర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలపై దాడులను మానుకోండి



**ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాస్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

గతకొద్ది రోజులుగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఉన్న ఆర్ఎంపి ,పియంపి ల క్లినిక్ లపై వైద్య శాఖ అధికారులు చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాస్ రావు జిల్లా కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా లు శుక్రవారం ఓ ప్రకటనలో అన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో పేదప్రజలకు ప్రాథమిక వైద్యాన్ని అందిస్తున్న గ్రామీణ వైద్యులపై వైద్య శాఖ అధికారులు చేస్తున్న దాడులపై పునరాలోనచేయాలని కోరారు.కొంతమంది గ్రామీణ వైద్యులు పరిమితికిమించి చేస్తున్న అనైతిక వైద్య పద్ధతులను మార్చుకోవాలని హితవు పలికారు. అడ్డగోలుగా వైద్యం చేస్తున్న ఆర్ఎంపి ల వ్యవహారశైలి వలన గ్రామీణ వైద్య వ్యవస్థకి కళకంగా మారే అవకాశం ఉందన్నారు .ఇకనైనా గ్రామీణ వైద్యులు బాద్యతయుతమైన వైద్యం అందించాలన్నారు.

# యువకులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

దేశాభివృద్ధి యువత చేతుల్లో ఉందని, దేశం పురోగమించాలంటే మంచి నాయకత్వం ఉండాలని, ఆ అవకాశం భారత రాజ్యాంగం మనకు ఓటు హక్కు ద్వారా కల్పించిందని, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ అంబాసిడర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో ప్రతి తరగతిని సందర్శించి ఏప్రిల్ 1, 2024 నాటికి 18 ఏళ్ళు నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఓటు వేసి గొప్ప అవకాశముంటుందని, ఆ తోలి అనుభూతి పొందాలన్నారు. బ్రిటిష్ కాలంలో కొందరికే ఓటు వేసే అవకాశముండేదని, కానీ నేడు భారత రాజ్యాంగం 18 ఏళ్ళు నిండిన అందిరికి అవకాశం కల్పిస్తూ దేశాభివృద్ధిలో పాలుపంచుకునేలా ఓటు అవకాశాము కల్పించందని అన్నారు. ఓటరు హెల్ప్ లైన్ ద్వారా, లేదా ఈసీ, ఐ వెబ్ సైట్ ద్వారా గాని , ఫారం 6 ద్వారా గాని ఆఫ్ లైన్ లో ఓటరుగా పేరు నమోదు చేసుకోవచ్చని అన్నారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించాలన్న, చట్టాలు, చేయాలన్న, శాససభ, పార్లమెంటులోనే చేయవలసి ఉంటుంది కాబట్టి మన వాయిస్ ను ఓటు ద్వారా సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. భారత ఎన్నికల కమీషన్ కూడా ఎన్నికలలో నిలిచే ప్రతి అభ్యర్థి నేర చరిత్ర, స్థిర చరాస్తుల వివరాలు అఫిడవిట్ ద్వారా అందిరికి తెలియపరుస్తున్నదని, యువత విజ్ఞతతో ఓటు వేయాలని, దానిపైనే మీ జీవితం ముడిపడి ఉంటుందని గ్రహించాలని హితవు చెప్పారు. చట్టాలు, రాజకీయాల పట్ల యువత కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని, మద్యం, డబ్బు వంటి ప్రలోభాలకు గురికారాదని అప్పుడే సమాజానికి పాటుపడే నాయకున్ని ఎన్నుకోగలుగుతారని అన్నారు. యువత విదేశీ మోజులో పడి అక్కడ ఇబ్బందులకు గురవుచున్నారని, మన దేశంలోనే పుష్కలమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయని,సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో పాటు దేశాభివృద్ధికి పాటుపడిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. రంగనాథరావు, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సలాం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్య గమనిక తో సోషల్ మీడియా ద్వారా మంచి చెడూ రెండూ సందేశాన్ని తెలిపే చిత్రం

**యువతకు సందేశాత్మక చిత్రం ఈ ముఖ్య గమనిక**

**జిల్లాకు చెందిన రాజశేఖర్, సాయి కృష్ణ ప్రొడ్యూసర్లుగా నిర్మించిన చిత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సోషల్ మీడియా ద్వారా మంచి చెడూ రెండూ ఉంటాయని అందులో మంచిని మాత్రమే స్వీకరిస్తే జీవితం ఆనందమయం అవుతుందని తెలిపే చిత్రం ముఖ్య గమనిక. ఈ చిత్రంలో నిజామాబాద్, ఆర్మూర్ కు చెందినరాజశేఖర్, సాయి కృష్ణ ప్రొడ్యూసర్లు గా, వి. వేణు మురళి ధర్ డైరెక్టర్ గా పని చేయగా కిరణ్ వెన్న సంగీతాన్ని అందించారు. హీరో విరన్ ముట్టం శెట్టి, హీరోయిన్ లావణ్య, ఆర్యన్, యేండాల హరి ప్రసాద్, చిత్రం బాషా తదితరులు నటించారు. నిజామాబాద్ నగరంలోని వేణు మాల్ లో గల పివీఆర్ లో ఈ సినిమాని అభిమానులతో చూసి ఈ చిత్రంలో ముఖ్య పాత్రను పోషించిన యేండాల హరి ప్రసాద్ మాట్లాడుతూ.. నేను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టకు చెందిన వాడినని, చాలా ఏళ్లుగా సినిమాల్లో రాణించాలని ప్రయత్నం చేస్తున్నానని, ఇప్పటివరకు పలు సినిమాలలో నటించానని తెలుపుతూ ముఖ్య గమనిక చిత్రంలో మంచి రోల్ పోషించానని సంతోషం వ్యక్తం చేశారు. ఈ చిత్రం ద్వారా తనకు మంచి గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో తప్పు చేయడమే కాదు తప్పు చేయాలన్న ఆలోచన వచ్చినా ఎన్నో అనర్థాలకు దారితీస్తుందని సినిమా సారాంశంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించామన్నారు. ఈ చిత్ర నిర్మాణం అంతా హైదరాబాద్ పరిసరాల్లోని పూర్తి చేసామని, హీరో హీరోయిన్ గా నటించిన విరన్ ముట్టం శెట్టి అల్లు అర్జున్ కు బంధువులని, తాను మంచి పాత్ర పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సినిమా అభిమానులు ఈ చిత్రాన్ని వీక్షించి ఆదరించాలన్నారు. నిజామాబాద్ కు చెందిన వారముగా ఈ సినిమాలో ముఖ్యపాత్రలో పోషించామని, నిజామాబాద్ ప్రజలు మా సినిమాను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్య టెక్నికల్ ఇన్స్టిట్యూట్ యజమాని సత్యం, మద్ద చంద్రశేఖర్, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఏటిఎస్ శ్రీనివాస్, చిదంబర్, ముకుందం శ్రీనివాస్, అంగి రేకుల సాయిలు, గంగాధర్ యాదవ్, రచయిత, గాయకులు వాడి కర్క రమేష్, నవీన్, సినిమా అభిమానులు పాల్గొన్నారు.

## ఔర్ ఏక్ బార్.. మోడీ సర్కార్ కోసమే బిజెపిలో చేరికలు

**ఎమ్మెల్యే ధన్పాల్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన బీఆర్ఎస్ నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ కోసం మేము సైతం అంటు బిజెపి పార్టీలో చేరుతున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అధ్యక్షతన బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికల సమావేశానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నూతనంగా బిజెపి పార్టీలో చేరిన బిఆర్ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ కులాచారి, హరీష్, అనుచరులను బిజెపి పార్టీ కండువాతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు దేశం మొత్తం రామ నామ జపం ఏవిదంగా అయితే జరుగుతుందో ఆ బాల రాముని ప్రతిష్ట చేసిన మోడీ పేరు కూడా దేశ ప్రజలందరూ జపం చేస్తున్నారని ఆయన అన్నారు. కేంద్రంలో మరో సారి మోడీ సర్కార్ కోసం దేశ ప్రజలందరూ రామున్ని వేడుకుంటున్నారని, కేంద్రంలో మన ఇందూర్ లో ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో కాషాయ జెండా మరో సారి ఎగరడం పక్క అని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఒక్క అవినీతి మచ్చలేని నాయకుడిగా సూపరిపాలన అందిస్తున్న మోడీ, బిజెపి కేంద్ర నాయకత్వం తీసుకొస్తున్న అనేక సంక్షేమ పథకాలు చూసి నేడు దేశం కాదు ప్రపంచం మొత్తం మోడీ వైపు, భారతదేశం వైపు చూస్తున్నాయన్నారు. అటువంటి పార్టీ మోడీకి ఆకర్షితులై బిజెపిలో చేరిన వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కార్పొరేటర్ మెట్టు విజయ్, మండల అధ్యక్షుడు సుక్క మధు, పుట్టా వీరేందర్, రోషన్ లాల్ భోర, నాయకులు బొబ్బిలి వేణు, శిలా శ్రీనివాస్, భాస్కర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ బిడ్డల దర్శక నిర్మాతలతో చిత్రీకరించిన సినిమా ముఖ్య గమనికను ఆదరించండి

**" ముఖ్య గమనిక " తో సోషల్ మీడియా ద్వారా మంచి చెడు తెలిపే సందేశాత్మక చిత్రం**

**సినిమా సహ కథానాయకుడు ఎండల హరిప్రసాద్**

**జిల్లాకు చెందిన రాజశేఖర్, సాయి కృష్ణ ప్రొడ్యూసర్లుగా ఈ చిత్రం నిర్మాణం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



చిన్న సినిమాలను ఆదరించాలని ముఖ్యంగా ఉబ్ నిజామాబాద్ జిల్లాకు చెందిన దర్శక, నిర్మాత, కళాకారులలతో చిత్రీకరించిన ముఖ్య గమనిక సినిమాను ప్రోత్సహించాలని సహ కథానాయకుడు ఎండల హరిప్రసాద్ ప్రేక్షకులను కోరారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణానికి చెందిన సత్య ఎలక్ట్రికల్స్ యాజమాని లోకం శ్రీనివాస్ అతని కుమారులు రాజశేఖర్, సాయి కృష్ణ నిర్మించగా అతని అల్లుడు మురళీధర్.వి దర్శకత్వం వహించిన "ముఖ్య గమనిక సినిమా" రిలీజ్ సందర్భంగా శుక్రవారం ఆయన నిజామాబాద్ నగరంలోని పివిఆర్ వేణు సినీ మాల్ లో పాత్రికేయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ స్టాగ్రామ్ లాంటి అనేక సోషల్ మీడియాల వల్ల ఎదురవుతున్న అనర్ధాలపై క్రైమ్, థ్రిల్లర్, ఇన్వెస్టిగేషన్ తో ప్రజలను చైతన్యవంతం చేసేలా మంచి సందేశాన్ని ఇచ్చే చిత్రంగా ఉందన్నారు. ప్రముఖ హీరో అల్లు అర్జున్ మేన మామ కొడుకు వీరన్ ముత్తుషెట్టి ప్రధాన కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్టకు చెందిన తాను ఈ సినిమాలో సహ నటుడిగా నటించి ప్రజల ఆధార అభిమానాలు చూరగొంటానని అలాగే తాను బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాతో పాటు మరో ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నట్లుగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బంధువులు, శ్రేయోభిలాషులు శేఖర్, చిల్వేరి సత్యనారాయణ, జిల్లా మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు ఏటీఎస్ శ్రీనివాస్, న్యాయవాది అరవింద్ కుమార్, చిదంబరం తదితరులు పాల్గొన్నారు.

## గుడ్డిగా ఏది నమ్మవద్దని రామన్ ఎఫెక్టు కు కారణము

**జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావు**

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ఈ మండల మానిక్బండార్ జెడ్ పి హెచ్ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో, జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా మాక్లూర్ మండల స్థాయి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది.దీనికి ముఖ్య వక్తగా విచ్చేసిన నర్రా రామారావు మాట్లాడుతూ శాస్త్రవేత్తలు కష్టపడి కనుగొన్న పలాలతో మనం సుఖజీవనం గడుపుతున్నామన్నారు. సైన్స్ లేనిది మానవ మనుగడ లేదన్నారు.మానిక్ బండార్ జిల్లాపరిషద్ పాఠశాలలో ఇంచార్జ్ రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కొయేది నర్సింలు మండల కన్వీనర్ బోడా ప్రమోద్ ఫిజిక్స్ ఫోరం ఇన్చార్జి సుదర్శన్ టీచర్ యూనియన్ అధ్యక్షులు గాంగొని సంజీవ్ లు ప్రసంగించారు. అనంతరం ఉపన్యాస పోటీల్లో ప్రథమ స్థానంలో జి.మనోజ్ఞ (బ్రిలియంట్ హై స్కూల్) స్థానంలో డి.హర్షిత (మధన్ పల్లి పాఠశాల ) తృతీయ స్థానంలో ఆర్ హర్ష (కేజీబీవీ మాక్లూర్ ) మరియు కన్సలేషన్ ప్రైజ్ ఆర్ మనోజ్ఞా (మానిక్ బండార్ )గెలిచిన వీరికి ముఖ్య వక్తల చేతుల మీదుగా బాహుమతులను అందజేయడం జరిగింది. కార్యక్రమములో వీరితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని నాగిరెడ్డి పేట్ మండలం మసాన్ పల్లి గ్రామ బిఅర్ఎస్ నాయకులు నర్సింహ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నరహరి రెడ్డి, మల్కరెడ్డి సంజీవ్ రెడ్డి బిఅర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ గంగిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో భక్తుల కిటకిట

**క్యూలన్లో తొక్కిసలాటలో ఇద్దరికి గాయాలు**

ములుగు,ఫిబ్రవరి23 : మేడారం మహాజాతరకు భక్తులు లక్షలాదిగా తరలివచ్చి తనివితీరా మొక్కులు చెల్లించుకొని తన్మయత్వం పొందుతు న్నారు. కాగా, భక్తులు పోటెత్తడంతో మేడారం క్యూలైన్లలో తొక్కిసలాట నెలకొంది. సమ్మక్క భక్తులు– హి జ్రాలు ఘర్షణకు దిగారు. పరస్పరం దాడి చేసుకోవడంతో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి ఇద్దరి పరిస్థితి విష మంగా ఉంది. బాధితుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిసింది. క్షతగాత్రులను అంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
24-02-2024


## గాంధారి మండల బిఆర్ఎస్‌కి బిగ్ షాక్



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

ఎల్లారెడ్డి నియోజక వర్గం గాంధారి మండల బి.అర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. గండివెట్ గ్రామ మాజీ సొసైటీ ఛైర్మన్ శ్రీనివాస్, చెన్నపూర్ ఏ ఎం సి మాజీ చైర్మన్ కాంతారెడ్డి, మేడిపల్లి గ్రామ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు షాబుద్దిన్ ఏ ఎం సి డైరెక్టర్ తిరుపతి, బుర్గుల్ గ్రామ మాజీ సర్పంచ్ రవి, డైరెక్టర్ ప్రవీణ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఎల్లారెడ్డి నియోజక వర్గ సమస్యలపై ఎమ్మెల్యే మదన్ మోహన్ అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారానికి చేస్తున్న కృషిని చూసి బిఅర్ఎస్ పార్టీకు రాజీనామా చేసి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో స్వాగతించినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

## బాసర ట్రిబుల్ ఐటీలో తెనుగు శిరీష ఆత్మహత్యపై విచారణ జరిపించాలి

### పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బాసర ట్రిబుల్ ఐటీలో పియుసి మొదటి సంవత్సరం చదువుతున్న తెనుగు శిరీష ఆత్మహత్య పై సిబిఐ విచారణ జరిపించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలో పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం రాజేశ్వర్ మాట్లాడుతూ ఏ యూనివర్సిటీలో లేని ఆత్మహత్యలు ఒక్క ట్రిబుల్ ఐటీ లోనే ఎందుకు జరుగుతున్నాయని, ప్రతి విద్యా సంవత్సరం పదుల సంఖ్యలో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రతి ఆత్మహత్యను వ్యక్తిగత కారణాలను జోడించి చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యార్థులతో మాట్లాడనివ్వ కుండా క్యాంపస్ లో విద్యార్థి సంఘాలను అనుమతించడం లేదని, విద్యార్థుల ఆత్మహత్యల కారణాలు తెలుసుకోవడానికి గత సంవత్సరం రేవంత్ రెడ్డి గోడ దూకి లోపలికి పోయారని, వరుసగా జరుగుతున్న ఆత్మహత్యలపై సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు ప్రిన్స్, జయంతి, రవీందర్, అక్షయ్, బిందు, ప్రవీణ, అనూష, నవ్య, రేణుక, భారత్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు ఘన సన్మానం

### ఎంపీడీవో సేవలు అభినందనీయం. జడ్పీటీసీ

### సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపిన ఎంపీడీవో చిన్నారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించి లోకసభ ఎన్నికల బదిలీలో భాగంగా మెదక్ జిల్లా చేగుంటకు వెళ్తున్న ఎంపీడీవో చిన్నారెడ్డికి శుక్రవారం రోజు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కనగంటి శారద నాగరాజు, ముఖ్యఅతిథిగా పాల్గొని జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చిన్నారెడ్డి మాట్లాడుతూ కొన్ని ఏళ్ల నుండి ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు తోటి సిబ్బంది గ్రామాల మండల అభివృద్ధికి తనకు సహాయ సహకారాలు అందజేశారని, అది ఎన్నటికీ మర్చిపోలేదని ఆయన అన్నారు. ఎక్కడ విధులు నిర్వహించిన మండలానికి మాత్రం మర్చిపోలేనిరని వివరించారు. జడ్పిటిసి తిర్మల్ గౌడ్ మాట్లాడుతూ ఎంపీడీవో చిన్నారెడ్డి విధుల్లో చేరిన నుండి నేటి వరకు అందరితో కలిసి మెలిసి ఉంటూ మండలాన్ని అభివృద్ధికి చేయించారని ఆయన సేవలో అభినందనీయమని ఎంపీపీ కన్గంటి శారద నాగరాజు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు ఈ సందర్భంగా కొనియాడారు

## 6గురు పేకాట రాయుళ్ల అరెస్టు..

### రూ.8990లు స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో 6గురు పేకాట రాయుళ్లను పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ నాగ్ నాథ్ తెలిపారు. శుక్రవారం కల్దుర్కి గ్రామంలో పేకాట ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు సిబ్బంది తో కలిసి దాడి చేయడం జరిగిందని రూరల్ ఎస్ఐ నాగ్ నాథ్ పేర్కొన్నారు. జరిపిన దాడిలో 6గురు పట్టుబడ్డారని తెలిపారు. వారి దగ్గర నుండి 8వేల990 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ల కు అనుమతి లేదు...

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మార్చి 18వ తేదీ నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలు, ఫిబ్రవరి 28వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలపై అదనపు కలెక్టర్లు అదనపు ఎస్పి తో కలిసి జిల్లా అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ముందుగా పదవ తరగతి పరీక్షల నిర్వహణపై కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 18వ తేదీ నుండి ఏప్రిల్ రెండవ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడతాయని జిల్లాలో సుమారు 8500 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా వారి కొరకు 49 కేంద్రాలలో 204 పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ కొనసాగుతుందని, 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లు మూయి స్తామన్నారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఒక గంట ముందుగానే చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరాకు, త్రాగునీటి ఏర్పాట్లకు, పారిశుద్ధ్యం మెరుగుకు, వైద్య శిబిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్షలు రాసే అభ్యర్థులు సెల్ ఫోన్లు కు అనుమతి లేదని అదేవిధంగా సాంకేతిక పరికరాలకు కూడా అనుమతించబోమని తెలియజేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 28వ తేదీ నుండి మార్చి 14 వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు జిల్లాలో 19 కేంద్రాలలో 9 వేలమంది పరీక్షలకు హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విధులు నిర్వర్తిస్తున్న ఇన్విజిలేటర్స్‌కు సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. పరీక్షలను సంబంధిత అధికా రులు సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసా గేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్ అదనపు ఎస్పి చెన్నయ్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పంజాబ్ రైతులపై హర్యానా పోలీసుల ఫాసిస్ట్ హంతక దాడిని ఖండించండి

### తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మద్దినేని బసవయ్య, తోటకూరి వెంకట నరసయ్య.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఫిబ్రవరి 20 న సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో హర్యానా పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్టు హంతక స్వభావంతో అత్యంత కరకషంగా జరిపిన కాల్పులలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభకరన్ సింగ్ మరణించాడు. ఈ నరహంతకు దాడిని తెలంగాణ రైతు సంఘం చింతకాని కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసుల ను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తుంది. ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని కూడా తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మద్దినేని బసవయ్య, తోటకూరి వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతుల పండించిన పంటకు ఎం ఎస్ పి అంటే రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని రుణ విమోచన చట్టం తీసుకురావాలని విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్తు రంగ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేసిక్ గా ఉపసంహరించుకోవాలని ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతంగ పోరాటం మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమానుషంగా కాల్పులు చేయడం కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్పొరేట్ మతతత్వ విధానాలకు నిదర్శనమని తెలంగాణ రైతు సంఘం అభిప్రాయపడుతుంది .ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతాంగ పోరాటం సందర్భంగా మూడు నెలల సాగు చట్టాల ఉపసంహరణకు రైతుల పంటలకు ఎం ఎస్ పి ఇస్తామన్న నరేంద్ర మోడీ రాతపూర్వక హామీని అమలు చెయ్యని కారణంగా తిరిగి ఉద్యమ బాట పట్టిన రైతుల న్యాయమేనా ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి నిర్బంధం ద్వారా అణిచివేత ద్వారా ఉద్యమాన్ని ఆపాలనుకోవడం ఫాసిస్ట్ ఆలోచన తప్ప వేరు కాదని తెలంగాణ రైతు సంఘం పేర్కొన్నది శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పుల ను ఖండించవలసిందిగా ప్రజలను ప్రజాస్వామిక వాదులను, మేధావులను తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మద్దినేని బసవయ్య, తోటకూరి వెంకట నరసయ్య కోరినారు.

## రాజస్థానీ దాబాలో గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




జక్రాన్ పల్లి లోని రాజస్థానీ డాబా లో గంజాయి అమ్ముతున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు డిచ్పల్లి సిఐ కొంక మల్లేష్ తెలిపారు. జక్రాన్ పల్లి మండలం లోని అర్గుల్ గ్రామం హైవే పక్కన ఉన్న చౌదరి రాజస్థాన్ ధాబాలో ముందస్తు సమాచారం మేరకు జక్రాన్ పల్లి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఆ రాజస్థాన్ దాబా నడుపుతున్న వ్యక్తి అశోక్ అలియాస్ దల్లు తండ్రి మహేంద్రసింగ్, దమోరా గ్రామము, భూదా గుర్చి, జిల్లా జుంజున్, రాజస్థాన్ అనే వ్యక్తి వద్ద 210 గ్రాముల గంజాయి ఒక సెల్ ఫోను, నాలుగువేల రూపాయల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలిస్తామన్నారు. అయితే గ్రామాలలో గాని ఎవరైనా వ్యక్తులు లేదా ఏదైనా దాబా హెూటల్లో గంజాయి అమ్ముతున్నారని పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉ ంచుతామన్నారు.

## బిఆర్ ఎస్ పార్టీకి మరో షాక్

### కాంగ్రెస్ పార్టీలో చేరిన మాసం రత్నాకర్ పటేల్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

బిఆర్ ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. తెలంగాణ లెక్చరర్స్, టీచర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు మాసం రత్నాకర్ పటేల్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఆయన అనుచరులతో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా రెండు దశాబ్దాల పాటు టీచర్స్, లెక్చరర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన ఆయన రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అనుచరుడు. గత పది ఏళ్లుగా బి ఆర్ ఎస్ పార్టీ లో ఉండి, ఆ పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, సిరిసిల్ల లో కేటీఆర్ గెలుపునకు ఎంతో కృషి చేసిన తనను ఎలాంటి గుర్తింపు లేకపోవడంతో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు.



## నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణపై వర్కుషాప్ నిర్వహణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తె%ఖు%లంగాణ రాష్ట్ర ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారిచే బోనకల్ లో నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ పురుషులకు స్థానిక ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ 1, మహిళకు హాల్ 2లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్,ఏపిపీసి కో ఆర్డినేటర్ సత్యం శిక్షణ నిర్వహుకులు వీర బ్రహ్మాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాల్ని అందుకోవాలని ఇలాంటి నైపుణ్యశిక్షణ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు ధ్రువ పత్రం తోపాటు సంస్థ బ్యాగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలములోని వివిధ గ్రామాల నిరుద్యోగ పురుషులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఉపాధి హామీ పనులు, నర్సరీ, ఫీడర్ ఛానల్‌ను పరిశీలించిన ఎంపీడీవో

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామం లోని ఉపాధి హామీ పనులను, నర్సరీని, మల్లు పల్లి గ్రామంలోని ఫీడర్ ఛానల్ ను ఎంపీడీవో సంతోష్ రెడ్డి పరిశీలించారు. పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోడూరు సాయి గౌడ్, ఏపీఓ రాధిక, టీఏ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కొండల్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



TIMES OF VARTHA (24-02-24)RR_times of varha main (13-2).qxd 2/24/2024 6:17 AM Page 5



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
24-02-2024



# బిజెపితోనే సమగ్ర అభివృద్ధి

**బీజేపీ శాసన సభ పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి.**

**సంక్షేమం అంటేనే నరేంద్ర మోడీ అభివృద్ధి అంటేనే బిజెపి సర్కార్...**

**చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**దేశ అభివృద్ధి ,అణగారిన వర్గాల అభివృద్ధి మోదీ ప్రభుత్వంతోనే సాధ్యం.**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం రోజు శేరిలింగంపల్లి అసెంబ్లీ నానక్ రామ్ గూడ నుండి మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు జరిగిన రోడ్ షో, హఫీజ్ పేట్ డివిజన్ ఆల్విన్ కాలనీలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభా పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి , చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంఛార్జి మల్లారెడ్డి, ప్రబారి శ్రీనివాస్ ,అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, కొరడాల నరేష్ , కసిరెడ్డి భాస్కర్ రెడ్డి , సురభి రవీంద్ర రావు ,ప్రభాకర్ యాదవ్, మహేష్ యాదవ్ , నవతారెడ్డి , సింధు రెడ్డి, బిందు, నరేందర్ రెడ్డి , మహేష్ యాదవ్, శ్రీధర్ గౌడ్, బీజేపీ శ్రేణులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి దేశ వ్యాప్తంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్రల్లో భాగంగా తెలంగాణ లో 5యాత్రలు జరుగుతున్నా యని ఇందులో వేలాదిగా ప్రజలు, యువత, రైతులు తరలి వస్తున్నారని అన్నారు. దేశ అభివృద్ధి అణగారిన వర్గాల అభివృద్ధి మోడీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. మోడీ సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుండి మంచి స్పందన ఉందని అన్నారు.గత ప్రభుత్వం చేసిన మోసాలు మళ్ళీ కాంగ్రెస్ చేసిన మోసాలు ప్రజలకు అవగాహనా ఉందని, ప్రజలు కుటుంబ పార్టీలను నమ్మరని, ప్రజలు రామరాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రం లో మళ్ళీ మోడీ ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, మూడవ సారి మోడీ ప్రధాని కావడం ఖాయమని, ముఖ్యంగా తెలంగాణా నుండి అత్యధిక ఎంపీ సీట్లు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు ,డివిజన్ నాయకులు ,వివిధ మోర్చల నాయకులు , కార్యకర్తలు అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) నూతన కార్యవర్గాన్ని గురువారం చందూర్ లోని శ్రీ సాయి విద్యాలయం లో జరిగిన డిస్ట్రిక్ జనరల్ బాడీ మీటింగ్ లో మామిడాల్ మోహన్, కాంతి గంగారెడ్డి లు ఎన్నికల అధికారుల గా వ్యవహరించి నిర్వహించిన ఎన్నికల్లో మాక్లూర్ మండలం కు చెందిన రాస నిత్యానందం ను జిల్లా అధ్యక్షులుగా,నందిపేట్ కు చెందిన అరుణ్ కుమార్ ను జనరల్ సెక్రెటరీగా, చందూర్ కు చెందిన ఉప్పాల మధును ట్రెజరర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు శ్రీనివాస్ రావు (నవీపేట్), కిరణ్(ఆర్మూర్), చైతన్య(నిజామాబాద్), నబి (డిచ్పల్లి), ప్రసాద్ రావు (భీంగల్), నగేష్ (వర్ని)లను ఉపాధ్యక్షులు గా, .... వేణు గోపాల్, రాజు రెడ్డి, కళ్యాణ్, హరీష్, చిరంజీవి లను జాయింట్ సెక్రటరీ లుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర స్పోక్ పర్సన్ జయ సింహ గౌడ్ మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామీణ ప్రాంత బడ్జెట్ స్కూల్ సమస్యల పై పోరాటాలు చేయాలని అలాగే సంఘ అభివృద్ధి కి ఎల్లవేళలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్లు నర్సింగ్ రావు, ధర్మ రాజు, రమణా రావు, గోవర్ధన్, జిల్లాలోని అన్ని మండలాల ట్రస్మా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎన్నికలలో పోలీస్ శాఖ అధికారులు సిబ్బంది విధులపై అవగాహన పొందాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

రాబోయే పార్లమెంటు ఎన్నికలలో పోలీస్ శాఖ అధికారుల సిబ్బంది సహకారం ఎంత అవసరమని విధులపై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలని అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశ మందిరంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల విధుల నిర్వహణపై అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 16వ పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణకు పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పొందాలని తెలిపారు. స్ట్రాంగ్ రూముల నుండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి పంపిణీ పోలింగ్ కేంద్రాల కు తరలింపు భద్రతతో కూడిన అంశాలుగా పేర్కొన్నారు. పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్లలో అందించే వరకు అనంతరం స్ట్రాంగ్ రూమ్లో భద్రపరిచే వరకు పోలీసు బందోబస్తు సిబ్బంది విధులు ఉంటాయన్నారు. ఎన్నికల ప్రచారంలో చెక్ పోస్ట్ ల వద్ద వాహనాల చెకింగ్ ర్యాలీలు సమావేశాలు పైనిగా పెంచి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా బాధ్యతతో కూడిన విధులు పోలీస్ అధికారులకు ఉంటాయన్నారు. విధులను నిర్వర్తించే పోలీస్ అధికారులకు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అందజేస్తామన్నారు. అదనపు ఎస్ పి చెన్నయ్య మాట్లాడుతూ... చెక్ పోస్ట్ లలో సిబ్బంది తప్పనిసరిగా విధులలో ఉండాలని అన్నారు వాహనాల చెకింగ్ లో పారదర్శకత పాటించాలన్నారు. ర్యాలీలు సమావేశాలు ప్రతి ఒక్కటి ఎన్నికలలో రికార్డు చేయబడతాయని ఎన్నికల అధికారులకు సహకరించాలన్నారు అధికారుల ందరూ టీం వర్క్ గా పనిచేసి సమన్వయంతో ఎన్నికలను నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో సిఐలు సత్యనారాయణ, సంజీవ్, ఎస్ఐలు రియాజ్ పాషా, ఝాన్సీ, డిఎల్ఎంటి లు రాములు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## గానుబండ గ్రామం వనంలో ఘనంగా సమ్మక్క సారక్క జాతర కార్యక్రమం

**వనదేవతల గద్దెలను తన సొంత ఖర్చులతో నిర్మించిన ఓబీసీ సెల్ అధ్యక్షులు రుద్ర రామచంద్రు**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి





గానుగుబండ గ్రామంలో వనంలోని ఘనంగా సమ్మక్క సారలమ్మ మినీ జాతరను గానుగుబండ గ్రామ ప్రజలు ఘనంగా ఇప్పటికీ గత పది సంవత్సరాలుగా సమ్మక్క సారలమ్మ జాతరను గ్రామ ప్రజలు గ్రామ మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, ఓబిసి సెల్ అధ్యక్షులు రుద్ర రామచంద్రు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు బోనాలతో వాడ వాడల ఊరేగింపుల తో డప్పు చప్పులతో నృత్యాలతో ఆట పాటలతో గ్రామ ప్రజలు మినీ జాతరను జరుపుకుంటారు. ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర పండుగగా గుర్తించింది. ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క-సారలమ్మ జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతోంది. గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్బాంధవులుగా, కేవలం తెలంగాణలోనే గాక భారత దేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారు. వనదేవతలు సమ్మక్క-సారక్క. మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది. భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.ఈ మినీ జాతరను గ్రామ ప్రజల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.

## నేడే శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక వార్షిక బ్రహ్మోత్సవాల్లో మార్చి 8 వరకు జరిగే ఉత్సవాలలో భాగంగా నేడు శనివారం రాత్రి స్వామి వారి కల్యాణం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లను ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఆలయం సన్నిధిలో ఆలయ ముఖ మండపం యాగశాలను ఏర్పాటు చేశారు.కళ్యాణ మండపానికి రథానికి రంగులను వేసి సిద్ధం చేశారు.ఆలయం లోను ఆలయంలోని వీధుల చుట్టూ ముఖద్వారం వద్ద విద్యుత్ కాంతి దీపులతో అలంకరించారు. 24 తేదీన స్వామి వారి ప్రత్యేక కల్యాణోత్సవం 26న స్వామి వారి రథోత్సవం 28న స్వామి వారి పొన్నోత్సవం 5వ తేదీన స్వామి వారి పారువేట 8వ తేదీ వరకు స్వామివారి ముగింపు ఉత్సవాలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



## ఇంటర్నేషనల్ పాఠశాల స్థల సర్వే

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



లచ్చగూడెం ఇండోర్ స్టేడియం సమీపంలో రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనల నిర్మాణం కొరకు అధికారులు శుక్రవారం సర్వే నిర్వహించారు. ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఈఈ నాగశేషు లచ్చగూడెం లోని స్థలాన్ని పరిశీలించి స్టేడియం పరిసరాలు మొత్తం సర్వే చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ కోపూరి పూర్ణయ్య తహసిల్దార్ ఎ రమేష్,ఎంపిడివో రామయ్య,డిఈ వైకుంఠాచారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిటిసి కొప్పుల గోవింద రావు, ఏఈ గంగాప్రసాద్,గిర్ధావార్ ఉష,సర్వేయర్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బండ పోసానిపల్లిలో స్వయం పాలన దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - వెల్దుర్తి



వెల్దుర్తి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండ పోసాని పల్లి నందు విద్యార్థుల స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరిగింది .విద్యార్థులు ఉపాధ్యాయుల వలె బోధనతోపాటు ఆటలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఉపాధ్యాయులు ఎస్. సిద్ధ రామ గౌడ్ ,బి. కొండల్ రెడ్డి ,ఎండి .అమీరుద్దీన్,కే. స్వప్న , ఎం .బీరుగొండ, వి. శ్రీనివాస్, కే. కిరణ్ కుమార్ ,ఎండి. ఖదీర్ పాషా, సిహెచ్ .బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు

## టాస్క్ ఫోర్స్ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల పరిషత్ నందు మండల పరిషత్ అధ్యక్షులు కోపూరి పూర్ణయ్య అధ్యక్షత న టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో గ్రామీణ రహదారుల నిర్మాణానికి 3 కోట్ల రూపాయలను మంజూరు చేసిన మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, మండలాధికారులకు టాస్క్ ఫోర్స్ ఇష్యూస్ కలగకుండా అక్రమంగా ఇసుక తరలించకుండా ప్రతి ఒక్కరు సోమవారం అనగా 25తారీకు నుండి కూపన్స్ ఇవ్వడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు కూపన్స్ తీసుకొని ఇసుక రవాణా చేయవలసిందిగా అధికారులకు సహకరించవలసిందిగాతగు సూచనలు చేశారు . అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. సమావేశంలో తహసిల్దార్ ఏ రమేష్, ఎంపీ వో మల్లెల రవీందర్ ప్రసాద్, ఎం డి ఓ రామయ్య,ఎస్ ఐ నాగుల్ మీరా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు పండ్లు, నీరు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

పట్టణంలోని ఆర్కే 1ఏ గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరలో సేవలందిస్తున్న వాలంటీర్లకు, విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గౌతమి అధ్యక్షుడు భీమ మల్లేష్ ఆధ్వర్యంలో సుమారు 100 మందికి పండ్లు, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. క్లబ్ జిల్లా యూత్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్, జాతీయ సేవా పథకం జిల్లా కన్వీనర్ ఊదారి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ, గత మూడు రోజులుగా వాలంటీర్లు, విద్యార్థులు ఎంతో శ్రమకోర్చి, జాతర వచ్చే భక్తులకు సేవలు అందిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అనిల్ రావు, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ దారుణ హత్య

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేస్తున్న హర్యా (40) హత్యకు గురయ్యాడు. దుండగులు అతడిని హత్య చేసి సబ్ స్టేషన్ ఫోన్, పర్సనల్ ఫోన్లు తీసుకుని పారిపోయారు. మృతుడు శంకర్పల్లి మండలం మోకిల గ్రామానికి చెందిన హర్యా ఆలూరు సబ్ స్టేషన్ లో రెండేళ్లుగా ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ లక్ష్మారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మోకిల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

TIMES OF VARTHA (24-02-24)RR_times of varha main (13-2).qxd 2/24/2024 6:17 AM Page 6



## జాతరకు పోటెత్తిన భక్తులు

**సమ్మక్క సారలమ్మ లకు మొక్కులు సమర్పణ**

**నేడు అమ్మవార్ల వనప్రవేశం**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ఏరియాలోని ఆర్కే 1ఏ గని పై సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర కు భక్తులు పోటెత్తారు. అమ్మవార్లకు మొక్కలు సమర్పించేందుకు ఉదయం నుండే భక్తులు బారులు తీరారు. పట్టణం, రామకృష్ణాపూర్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సింగరేణి ఏరియా యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది. శనివారం అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ పూజారి దూలం కనకయ్య గౌడ్, సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం సందర్భంగా ఆలయ ఏర్పాట్లపై తుంగ తుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పరిశీలించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆలయ అర్చకులు అర్వపల్లి రాంబాబు ఆచార్యులుని అడిగి తెలుసుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శుక్రవారం ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని నాలుగు రోజుల క్రితం ఆమె తండ్రి సాయన్న మరణం మరువకముందే కుటుంబంలో ఇలా జరగడం చాలా బాధాకరమైన విషయమని ఎంతో భవిష్యత్తు ఉన్న లాస్య నందిత ఇలా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం నిజంగా ఇప్పటికీ నమ్మశక్య ంగా లేదని ..ఈ సందర్భంగా సాయన్న కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గుర్తు చేసుకున్నారు.. ఎంతో సౌమ్యంగా అందరినీ అన్నా అంటూ పలకరిస్తూ చిరునవ్వులు చిందిస్తూ కళ్ళ ముందు కనిపించే లాస్య నందితా ఇక లేరు అన్న వార్త జీర్ణించుకోలేకపోతున్నాము. అని విషాదం వ్యక్తం చేశారు.. భగవంతుడు ఆ కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## హయత్ నగర్ ఎస్.హెచ్.ఓ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న సిపిఐ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణను శు క్రవారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు ఇన్స్పెక్టర్ రామకృష్ణ చట్టపరంగా చర్యలు తీసుకొని నేర రహిత పోలీస్ స్టేషన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.వారి వెంట సిపిఐ నాయకులు సామిడి శేఖర్ రెడ్డి,సక్రు ఉన్నారు.

## లాస్యనందిత మృతిపై విచారణ జరపాలి: బండి

హైదరాబాద్,ఫిబ్రవరి23 : కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. లాస్య మరణంపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను తొలగించాలని పోలీసులను కోరారు. యువ మహి ళా ఎమ్మెల్యే ప్రమాదానికి గురి కావడం బాధాకరమని కుటుంబ సభ్యుల ఆందోళనను పరిగణలోకి తీసుకురావాలని సూచించారు. నిక్కచ్చిగా విచారణ జరిపి వాస్తవా లను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు బండి సంజయ్. డ్రైవర్ ఆకాష్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అడిషనల్ ఎస్పీ సంజీవ రావు తెలిపారు.

# ఇంటి పన్నులు చెల్లించండి, పట్టణాభివృద్ధికి సహకరించండి

**శంకర్‌పల్లి మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి





గృహ, వాణిజ్య యజమానులు నెలాఖరుకల్లా వార్షిక ఇంటి, వ్యాపార పన్నులను పూర్తిస్థాయిలో చెల్లించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయన కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ పన్నుల వసూళ్లకు ఇళ్లకు, దుకాణాలకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ఇంటి నుంచే ఆస్తి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. వాణిజ్య వ్యాపార సంస్థలకు సంబంధించి ఆస్తి పన్నులు అధికంగా పెరిగినందుకు కౌన్సిల్ పన్నులు తగ్గించుటకు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది కానీ, ప్రభుత్వం వారు నిర్ణయం తీసుకోవడానికి జాప్యం ఉన్నందున ప్రస్తుతం ఉన్న పన్నునే వసూలు చేయుటకు సిడిఎంఏ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత పన్నులు 75% నుండి 100% చెల్లించాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం ఆమోదాను సారం పన్నులు తగ్గించబడతాయన్నారు. ప్రస్తుతం పన్నులు చెల్లించినచో 2 శాతం అపరాధ రుసుము నుండి బయట పడవచ్చని తెలిపారు. మార్చి 31లోపు అన్ని రకాల పన్నుల లక్ష్యాన్ని అధిగమిస్తామని కమిషనర్ తెలిపారు.

**పట్టణ అభివృద్ధికి సహకరించండి:**

మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో శంకర్‌పల్లి మున్సిపాల్టీ ఒకటి. పట్టణంలో కొన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. పట్టణ పౌరులు సకాలంలో ఇంటి పన్నులు, నల్లా పన్నులు చెల్లిస్తే పట్టణాభివృద్ధికి బాటలు వేసిన వారవుతారు. ప్రజలు చెల్లించే ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తామని చైర్మన్ విజయలక్ష్మి అన్నారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో గెలుపునకు కృషి చేయాలి

**ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి,హాజరైన కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమా వేశం కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ అధ్యక్షత నల్ల గండ్ల, హైదర్ నగర్ లోని రాం నరేష్ నగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే వారితో పాటు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీర్ ) కూడా ఉన్నారు.ఈ కార్యక్రమంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపైన కార్యకర్తల అభిప్రాయాలు సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా పట్నం సునిత మహెందర్ రెడ్డి,జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని వారు కోరారు.

## భాదిత కుటుంబానికి 15 లక్షలు చెక్కు అందించిన కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి

**ప్రమాదవశాత్తుమృతి చెందిన సెంట్రింగ్ కార్మికుడు**

**జి. నారాయణకు న్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రమాదవశాత్తు కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన సెంట్రింగ్ కార్మికుడు జి. నారాయణ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాల తో కెపిహెచ్ బి కాలనీలోని సంఖ్యా హాస్పిటల్ లో చేరడం జరిగింది. దురదృష్టవశాత్తు బాధితుడు మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలిసిన కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ కేపీహెచ్ బి కాలనీలోని స్థానిక నాయకుల ను అక్కడికి పంపించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరి గింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు నాయ కులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, శేరి సతీష్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి, బిల్డర్ తో సంప్రదింపులు జరిపి 15 లక్షలు రూపాయలు బాధిత కుటుంబాలకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆపదలో ఉన్న తమను ఆదుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ కి రుణపడి ఉంటామని బాధిత కుటుంబాలు తెలిపారు.

## ఎల్లమ్మబండ ముస్లిం గ్రీవియాడ్‌లో ఏర్పాటుచేసిన ప్రార్థన మందిరం

**ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి




శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ముస్లిం గ్రీవియాడ్ లో ఏర్పాటుచేసిన ప్రార్థన మందిరం (మసీదు అబూ బకర్ సిద్ధిక్ ) లో ముస్లిం సోదరులు ఈద్ ఘా, గ్రేవీయాడ్, మస్జిద్ డివిజన్ లోని అన్ని మసీదు కమిటీ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం సందర్భంగా ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రానున్న రంజాన్ మాసం సందర్భంగా కార్పొరేటర్ ముస్లింలు అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మైనారిటీ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి రంగాధముని చెరువు నాలా పరిశీలన

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గంలోని చేరువులు కబ్జాకు గురై అన్యాక్రాంతమవుతున్నాయని, గతపాలకుల నిర్లక్ష్యం, అధికారుల నిర్లక్ష్యం వలన బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో, నాలాలను కబ్జా చేయడం వలన వర్షాకాలం వచ్చినప్పుడు వరదలు రావడంతో ఇండ్లలోకి నీరుచేరి ప్రజలు అష్టకష్టాలు పడుతారు, ఆ సమయంలో ప్రజలు ప్రభుత్వాన్ని నిందిస్తారు, కాబట్టి నాలాలను, చెరువుల కబ్జాలను ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. కూకట్పల్లి లోని రంగాధముని చెరువు నాలాను ఎన్ఫోర్స్మెంట్, జి హెచ్ ఎం సి అసిస్టెంట్ సిటీ ప్లానర్ సమక్షంలో పరిశీలించగా అక్కడి నాల యొక్క శాశ్వత ప్రవాహం నుండి మల్లించి కొంతమంది బడా వ్యక్తులు, స్వాన్ లేక్ బిల్డర్స్ నాలపై శాశ్వత కట్టడాలను నిర్మించి కబ్జా చేసారని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలాజినగర్ డివిజన్ రంగాధముని చెరువు నాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి,కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుట్, కే దినేష్ కుమార్, సాదు ప్రతాప్ రెడ్డి, రఘు, సునీల్ యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, చూను పాష, నయీమ్, అల్లావుద్దీన్, ఖాజా, అమీర్, మోసిన్, జీషన్, ఇరఫన్, మొహమ్మద్ అక్బర్, మహిళా నాయకురాళ్లు, పుష్పా రెడ్డి, రేష్మ, కృష్ణవేణి, జ్యోతి, కల్పనా, పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు...

## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ చాలిస్ మకాన్ బ్లాక్ నెంబర్ 299 జి యఫ్ లో నివసించే నరసింహ (74) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, మల్లేష్, నరసింహులు, నాగరాజు, ఉమేష్, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## డివిజి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ చాలిస్ మకాన్ బ్లాక్ నెంబర్ 299 జిఎఫ్ లో నివసించే నరసింహ (74) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000లు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. శివరాజ్ గౌడ్, మల్లేష్, నరసింహులు, నాగరాజు, ఉమేష్, ప్రీతి తదితరులున్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
24-02-2024


## కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణి

**ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్**

**మహిళ లకు - పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కేసముద్రం మండల కేంద్రంలోని ఏంపిడిఓ కార్యాలయం ఆవరణలో రైతు వేదిక వద్ద తహసీల్దార్ దామోదర్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో 29 మంది లబ్ధిదారుల కు మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్యా మురళి నాయక్ కల్యాణ లక్ష్మి - షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారుల కు పంపిణి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ముఖ్యంగా మహిళ లకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ప్రజల ఆశీర్వాదం తో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిందని, పెదప్రజలకు అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుంది. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు జేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే రెండు రోజులలో మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేసిందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వంట గ్యాస్ రు! 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, త్వరలో శుభవార్త చెప్పడం జరుగుతుంది.అదే విధంగా త్వరలో గృహ విధ్యుత్ పథకం కూడా అమలు చేయడం జరుగుతుంది.ప్రజల సంక్షేమమే ధ్యేయం గా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, కక్ష పూరిత రాజకీయాలు చేయబోమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లొ సింగల్ విండో వైస్ చైర్మన్, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, టిపీసీసీ సభ్యులు దస్రునాయక్, వైస్ ఏంపిపి రావుల నవీన్ రెడ్డి,ఏంపిటిసి సట్ల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు..

## 5గురు పేకాట రాయుళ్ల అరెస్టు..

**5వేల 510రూపాయలు స్వాధీనం**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గం సాలురా మండలం హుంస గ్రామంలో 5గురు పేకాట రాయుళ్లను బోధన్ రూరల్ సిఐ కోలా నరేష్ ,సిబ్బందితో తో కలిసి పట్టుకున్నట్లు ఎస్సై నాగనాథ్ తెలిపారు. శుక్రవారం హుంస గ్రామంలో పేకాట ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేయడం జరిగిందని పేర్కొన్నారు. జరిపిన దాడిలో 5గురు పట్టుబడ్డారని తెలిపారు. వారి దగ్గర నుండి 5వేల 510 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## ఐనవోలు మల్లన్నస్వామి హుండీ లెక్కింపు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ ఆదాయం గత నెల జనవరి 19-01-2024 నుండి ఫిబ్రవరి 23.02.2024 వరకు (35 రోజులకు) రూ.44,46,004/-(హుండీ ద్వారా), వివిధ టికెట్స్ ద్వారా ఆదాయం రూ.1, 32,02,165/- వచ్చినది. మొత్తం రూ.1,76,48,169/- (టికెట్స్, హుండీ కలిపి) మిశ్రమ వెండి, బంగారం తిరిగి హుండీలో వేయనైనదని దేవాలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఇప్పుడు రూ.11,35,081/- ఎక్కువగా వచ్చినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ, వరంగల్ డివిజనల్ పరిశీలకులు జి.సంజీవ రెడ్డి, ఐనవోలు పోలీస్ స్టేషన్, హెడ్ కానిస్టేబుల్ రఘున రెడ్డి, మునిగాల రాజు, రాకేష్, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు మహబూబాబాద్ వారు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి ఎస్ఐ సందీప్ కుమార్‌ను సన్మానించిన ముస్లింలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా రాయపర్తి మండల ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వడ్డె సందీప్ కుమార్ ను శుక్రవారం రాయపర్తి ముస్లిం సోదరులు నమాజ్ అనంతరం మజీద్ ఏ నూర్ సదర్ సాహెబ్ ఎండీ హుసేన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ కప్పి, స్వీట్ అందించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల ప్రజలకి న్యాయ సేవను అందిస్తూ, మండల ప్రజల మన్ననలను పొందుతూ సందీప్ కుమార్ ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. అనంతరం ఎస్సై సందీప్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు, యువకులు సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సదర్ అబ్దుల్ రహమాన్, రహీమ్, మహ్మద్ యూసుఫ్, ఇక్బాల్, మహ్మద్ రఫీ, మహ్మద్ మహమూద్, మహ్మద్ రజాక్, ఖాసీం, మహ్మద్ అక్బర్, రహమాన్, రియాజ్, వసీమ్, తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టులపై దాడి

**నిందితులను అదుపులోకి తీసుకున్న ఎల్.బి నగర్ పోలీసులు**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి: జర్నలిస్టులపై దాడికి పాల్పడమే కాకుండా నానా దుర్భాషలాడిన నిందితులను ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దండిగ నరసింహ,చలమల శంకర్ అనే ఇద్దరు జర్నలిస్టులు ఎల్బీనగర్ లోని వారి పత్రిక కార్యాలయం నుండి తమ కారులో నెమ్మదిగా రోడ్డుపైకి వస్తుండగా అదే సమయంలో యాక్టివా వాహనంపై వస్తున్న ఇద్దరు మహిళలు వెనుక వైపు నుండి కారును బలంగా ఢీకొట్టారు. దీంతో కారు దిగిన జర్నలిస్టులు నరసింహ,శంకర్ వారి వద్దకు వెళ్లి ఇదేంటని సదరు మహిళలను ప్రశ్నించగా వారు తీవ్ర పదజాలంతో దుర్భాషలాడమే కాకుండా వారికి సంబంధించిన వ్యక్తులకు సమాచారం అందించారు.దీంతో బైకులపై అక్కడకు చేరుకున్న వ్యక్తులు జర్నలిస్టులపై దాడికి పాల్పడ్డారు.ఈ ఘటనలో జర్నలిస్టుల ఫోన్లు సైతం చెడిపోవడం జరిగింది. దాడికి పాల్పడుతున్న వ్యక్తులను ఆపేందుకు యత్నించిన శివ పైకి కూడా బెదిరింపులకు పాల్పడ్డారంటూ వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ దాడి ఘటనతో జర్నలిస్టులు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఇద్దరు మహిళలు శ్రీ దుర్గా, హేమలత స్నేహితులని వారి ఇరువురు హాస్టల్లో ఉంటున్నారని, మరో ఇద్దరు నిందితులు బండ మహేష్, మైసలు ప్రవీణ్ లుగా గుర్తించారు.సీసీ ఫుటేజ్ లో దృశ్యాలను, ప్రత్యక్ష సాక్షుల వివరాలను సేకరించడం జరిగిందన్నారు. నిందితులు ఏ రాజకీయ పార్టీకి చెందినవారు కాదని,జర్నలిస్టులు అనే విషయం ముందుగా నిందితులకు తెలియదని, యాదృచ్ఛికంగా ఈ ఘటన చోటు చేసుకుందన్నారు.237/2024 %బ/ం% 324,427,504 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచడం జరుగుతుందని ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపారు.

# ఎడపల్లిలో బీజేపీ విస్తృత స్థాయి సమావేశం





**పాల్గొన్న ఎంపీ అరవింద్.. ఎమ్మెల్సీ కవితపై హాట్ కామెంట్స్..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎమ్మెల్సీ కవిత మాదిరి తాను కమిషన్ల కు కక్కుర్తి పడే వ్యక్తిని కానని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి హాట్ కామెంట్స్ చేశారు.ఎడపల్లి మండలకేంద్రంలోనీ సరయు కన్వెన్షన్ హాలులో శుక్రవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ హాజరు అయ్యారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ... కవిత మాదిరి తాను కమీషన్లకు కక్కుర్తి పడే వ్యక్తిని కాదని, బిఆరెస్ గెలిచిన వంద రోజుల్లో ఎన్ ఎస్ ఎఫ్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని మాట ఇచ్చి తప్పిందని అన్నారు. దేశ వ్యాప్తంగా మూతపడ్డ 53 చక్కెర కర్మాగారాలను తెరిపించడం సాధ్యమైంది ఒక్క భారతీయ జనతా పార్టీతోనే అని బోధన్ చక్కెర కర్మాగారాన్ని కూడా భారతీయ జనతా పార్టీ పునరుద్ధరిస్తుందని అన్నారు. త్వరలోనే బోధన్ లో అతి పెద్ద రైల్వే జంక్షన్ ఏర్పాటు చేస్తామని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్ కా సత్ సబ్ కా వికాస్, వికసిత్ భారత్, బెటి బచావో భేటీ పడవో, ఉజ్వల యోజన, అయుష్మాన్ భారత్,సుకన్య యోజన, ముద్ర లోన్స్ వంటి అనేక సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందారని అన్నారు.కొన్ని ప్రతిపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వం సహాయం లేకుండా తమ ప్రభుత్వమే అన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ నీ గెలిపించాలని ప్రజలు ఇప్పటికే డిసైడ్ అయ్యి ఉన్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఒక కార్యకర్త పార్టీ పటిష్టత కోసం పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.జరగబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీని గెలిపించేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు.పార్టీ కోసం పనిచేసే వారికే పార్టీ టికెట్ దక్కుతుందని అన్నారు. మోదీకి జితావో దేశ్ కి బచావో అనే నినాదంతో ముందుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెడపాటి ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, నాయకులు నర్సింహ రెడ్డి,సుధాకర్ చారి,అసెంబ్లీ కన్వీనర్ కురెళ్ల శ్రీధర్, ఎడపల్లి మండల అధ్యక్షుడు కోలా ఇంద్రకరణ్, రెంజల్ జడ్పీటిసి మేక విజయ సంతోష్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు సురేష్, నాయకులు బూత్ స్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో ఎయిడ్స్ వ్యాధిపై కళా ప్రదర్శన







టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

మేడారం మహా జాతరలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు డిఎం అండ్ హెచ్ఓ, డ్యాప్కో సహాయ సహకారముతో స్పందన కళాబృందం, కళారంజని సందీప్ కళాబృందం ద్వారా మేడారం జాతరలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి వ్యాధి నాలుగు కారణాల ద్వారా వస్తుంది. రక్షణ లేని సెక్స్, కలుషితమైన రక్తమార్పిడి, కలుషితమైన సూదులు, సిరంజులు, తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే గర్భంధాలిస్తే పుట్టపోయే బిడ్డకు వస్తుంది. హెచ్ఐవి అంటువ్యాధి కాదు. ఈ నాలుగు కారణాల వల్ల మాత్రమే వస్తుందని తెలిపారు. సుఖ వ్యాధులు ఉన్నోళ్లకు హెచ్ఐవి వ్యాధి వచ్చే అవకాశం పది రెట్లు ఎక్కువ. సుఖ వ్యాధులు ఉన్నోళ్లు డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి. హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. యువకులు దీని పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి. తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉంటే ఆమె గర్భం దాలుస్తే పుట్ట బోయే బిడ్డను కాపాడడానికి ఏమి రేపిన్ అనే మందు ద్వారా పుట్టబోయే బిడ్డను కాపాడవచ్చు. కనుక గర్భం దాల్చిన ప్రతి తల్లి హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను హింసించకుండా ప్రేమ ఆప్యాయతలు చూపిస్తే, వారు ఎక్కువ కాలం జీవించడానికి అవకాశముందని, కళాకారులు, పాటల ద్వారా, పల్లె సుద్దుల ద్వారా, నాటకాల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాప్కో డిపిఎం స్వప్న మాధురి, మారి వరంగల్, మారి భూపాలపల్లి, వార్డ్ మిగ్రీన్, వార్డ్ ట్రాకర్స్, కేర్, ఆర్ డిఎంఎం, ఎస్ వైఓ విహాన్, స్వచంద సేవా సంస్థల ఆధ్వర్యంలో గత 4 రోజులుగా ఇంగిష్ మీడియం స్కూల్, జంపన్నవాగు, బస్ స్టాండ్, హరిత హెూటల్, పిఓ క్యాంప్ ఆఫిస్, చిలుకలగుట్ట సెంటర్లలో కళాప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిఎంలు, పాంప్లెన్స్, పోస్టర్స్ రక్త పరీక్షలు నిర్వహించారు. కళాకారులు పోలేపాక రమేష్, పోలేపాక సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే లాస్యనందిత మృతి పార్టీకి తీరని లోటు

**మాజి ఎమ్మెల్యే అరూరి రమేష్**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హైదరాబాద్ నగర కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత అకాల మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే అరూరి రమేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లాస్యనందిత చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా ఎన్నికై, తన తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న ఆశయాలను ముందుకు తీసుకుపోతూ.... అందరి మన్ననలు పొందుతున్న క్రమంలో నందిత రోడ్డు ప్రమాదానికి గురై, అకాల మృతి చెందడం తీవ్ర బాధాకరమన్నారు. ఆమె మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. సంవత్సరం క్రితం సాయన్న మరణం, ఇప్పుడు ఆయన కూతురు నందిత అకాల మృత్యువుకు లోనుకావడం విచారకరమని అన్నారు. శోకతప్తులైన సాయన్న కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్రులకు అరూరి రమేశ్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ప్రమాదంలో లాస్యకు తీవ్ర గాయాలు

**పోస్ట్ మార్టమ్ రిపోర్టులో వెల్లడి**



హైదరాబాద్,ఫిబ్రవరి23 : కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. నందిత మృతదేహానికి గాం ధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహిం చారు. అయితే ఆమె తలకు తీవ్ర గాయమైనట్లు పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైంది. ఎడమ కాలు ఎముక, దవ డ ఎముకతో పాటు ఛాతీ ఎము కలు పూర్తిగా విరిగిపోయాయి. ఆరు దంతా లు కూడా ఊడిపోయాయని వైద్యులు తెలిపారు. సీటు బెల్ట్ ధరించి ఉంటే గాయాలు తక్కు వగా అయ్యేవి అని వైద్యులు పేర్కొన్నారు. శవపరీక్ష పూర్తి చేసిన వైద్యులు.. ఆమె భౌతికఖా యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మరికాసేపట్లో కార్ఖానాలోని నివాసానికి లాస్య నందిత పార్థివదేహాన్ని తరలించనున్నారు. సాయంత్రం మారేడుపల్లిలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. లాస్య నందిత పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
24-02-2024


## ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు

(మొదటిపేజీ తరువాయి)

ముందు కవిత పీఏ అశోక్ కౌశిక్ సంచలన విషయాలు బయటపెట్టినట్లు సమాచారం. లిక్కర్ కేసులో పలువురికి ముడుపులు అందజేసినట్లు జడ్జి ముందు కౌశిక్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలిసింది. కవితతో పాటు కౌశిక్‌ని కూడా నిందితుడిగా సీబీఐ పరిగణిస్తోంది. సీబీఐ గతంలో ఇదే కేసుకు సంబంధించి హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వచ్చి స్టేట్‌మెంట్ తీసుకున్న విషయం తెలిసిందే. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా పలుమార్లు కవితను ప్రశ్నించింది. చివరగా గత ఏడా ది జనవరి 16న విచారణకు రావాల్సిందిగా కవితకు ఈడీ నోటీసులు జారీచేసింది. అయితే ఈడీ విచారణకు సంబంధించి సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున విచారణకు హాజరుకాలేనంటూ ఆమె లేఖ రాశారు. ఆ తర్వాత ఈడీ నుంచి కవితకు ఏ విధమైన సమాధానం రాలేదు. సుప్రీంలో పిటిషన్‌పై ఈ నెల 28న విచారణ జరగనుంది.

## అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్

(మొదటిపేజీ తరువాయి)

చెల్లించుకుంటున్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ , కేంద్ర మంత్రి అర్జున్ ముండా మేడారం చేరుకుని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్, కేంద్రమంత్రి నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తమిళిసై, అర్జున్ ముండా వనదేవతలను దర్శించుకున్నారు.దర్శనానంతరం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరానని తెలిపారు. ఇది గొప్ప జాతర అని కొనియాడారు. లక్షల కొద్దీ ప్రజలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారని తెలిపారు. 'నేను గవర్నర్‌గా మూడోసారి మేడారం జాతరకు రావడం నా అదృష్టం' అని గవర్నర్ తమిళిసై హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర అని కేంద్రమంత్రి అర్జున్ ముండా అన్నారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారన్నారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు. కాగా.. సమ్మక్క-సారలమ్మల నామస్మరణతో మేడారం మహా జాతర ప్రాంగణం మార్మోగుతోంది. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారాలను భక్తులు సమర్పిస్తున్నారు. ఇప్పటికే గద్దెలపైకి సమక్క సారలమ్మలు చేరుకోవడంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈనెల 21 నుంచి జాతర ప్రారంభమవగా.. నాలుగు రోజుల పాటు వనదేవతల జాతర జరుగనుంది. తిరిగి అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగియనుంది.

## ఎన్నికల ఏర్పాట్లలో ఇసి అధికారుల బిజీ

(మొదటిపేజీ తరువాయి)

13వ తేదీ తర్వాత ఏ క్షణమైన లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రాల్లో ఉన్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లతో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## సిద్దిపేట, జనగామ కలెక్టర్ల బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

శైలజ రామయ్యర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటి ల్‌ను నీటిపారుదల శాఖ స్పెషల్ సెక్రటరీగా బదిలీ చేశారు. సిద్ధిపేట నూతన కలెక్టర్ గా కామా రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరినినియమించించారు.వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను జనగాం జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు.జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్యను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశిం చారు. ప్రస్తుత పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న శైల జా రామ య్యర్‌కు రెవెన్యూ ముఖ్య కార్యదర్శి బాధ్యతలను అదనంగా అప్పగించింది. ఇంతకాలం ఆ బాధ్య తలు అదనపు హోదాలో చూస్తున్న సునీల్ శర్మను అక్కడి నుంచి రిలీవ్ చేసింది రాష్ట్ర సర్కార్.

## 27నే మరో 2 గ్యారంటీలు

దక్షిణాది కుంభమేళాకు ప్రాముఖ్యం ఇచ్చినప్పుడు.. మేడారం జాతరను కేంద్రం ఎందుకు విస్మరిస్తుందని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతరకు రావాలని కోరారు. మేడారం జాతరలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు పాల్గొని అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సీఎంకు అతిథి మర్యాదలతో సత్కరిం చారు. సీఎం రేవంత్ మాట్లాడుతూ... సమ్మక్కను దర్శనం చేసుకోకపో వడం వల్లే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూల్యం చెల్లించుకు న్నారని.. బీజేపీకి కూడా అదేగతి పడుతుందని హెచ్చరించారు. ములుగు జిల్లాతో, మంత్రి సీతక్కతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ముఖ్యమైన కార్యక్రమాలన్నీ మేం ఇక్కడి నుంచే ప్రారంభించాం. 'హాథ్ సే హాత్ జోడో యాత్ర' ఇక్కడి నుంచే ప్రారంభించా. మేడారం జాతరలో భక్తులకు ఇబ్బందులు రాకుండా రూ.110 కోట్లు మంజూరు చేశాం అని చెప్పారు. మేడారం జాతరపై కేంద్రం వివక్ష చూపడం సరికాదని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. జాతీయ పండుగగా ప్రకటించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లుగా పత్రికల్లో చూశాను. కేంద్రం కుంభమేళాను జాతీయ పండుగగా నిర్వహిస్తోంది. వందల కోట్లు విడుదల చేసింది. దక్షిణాది కుంభమేళా మేడారం జాతరకు మాత్రం కేవలం రూ.3 కోట్లు కేటాయించింది. తెలంగాణ ను కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందనేందుకు ఈ జాతర పట్ల ్యవహరిస్తున్న తీరే నిదర్శనం. అయోధ్యలో రాముడిని దర్శించుకోవాలని ప్రధాని మోదీ, అమిత్ షా చెప్పారు. ఆ మాదిరిగానే మేడారం జాతరను వారిద్దరూ వచ్చి దర్శించుకోవాలి. వారిని అధికారిక హోదాలో స్వాగతం పలికే బాధ్యతను నేను, మంత్రివర్గం చూసుకుంటాం అన్నారు.

## కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓటమి

మంచిర్యాల,ఫిబ్రవరి23 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబ పాలన ఖతమైం దని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపేర్కొన్నారు. కెసిఆర్ అవినీతే ఆయనను బొందపెట్టిందన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్ర లో కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. ఫామ్ హౌస్‌కు వెళ్లి కాలు విరగొట్టుకున్నాడన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే వృథా అవుతుందన్నారు. ఆ పార్టీ ఒక్క ఎంపీ సీటు గెలిచినా.. తెలంగాణకు లాభం లేదని.. గెలవకున్నా రాష్ట్రానికి నష్టం ఉండదన్నారు. మోసపూరిత కాంగ్రెస్ ను కూడా నమ్మొద్దని.. అవినీతి కి చిరునామా ఆ పార్టీ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు సంబంధించినవని.. మోదీతోనే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు చచ్చేది లేదన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కాంగ్రెస్ నాయకులే వద్దంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఏలి రూ.12 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాజేసిందని ఆరోపించారు. దేశంలో సకల సమస్యలకు కాంగ్రెస్ (అనీనిణసఃబబ) కారణమన్నారు. ఆర్టికల్ 370 ని రద్దుతో కశ్మీర్‌లో జాతీయ జెండా రెపరెపలాడుతోందన్నారు. 500 ఏళ్ల క్రితం నాటి అయోధ్య సమస్యను కేంద్ర ప్రభుత్వం శాంతి యుతంగా పరిష్కరించి, రామ మందిరాన్ని నిర్మించిందని తెలిపారు. 370 పార్లమెంటు స్థానాలు బీజేపీకి రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. అందులో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం కూడా ఉండాలన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమీ ఉండదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలందరూ నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాన మంత్రి కావాలని కోరుకుంటున్నారని కిషన్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ జన్మలో ప్రధాన మంత్రి కాలేడని విమర్శించారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ని గెలిపిస్తేనే హామీలు అమలు చేస్తామనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. శుక్రవారం కాగజ్ నగర్‌లో నిర్వహించిన బీజేపీ విజయ్ సంకల్ప్ యాత్రలో ఆయన పాల్గొన్నారు.

# లాస్యనందితది ముమ్మాటికీ ప్రమాదమే

- డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం
- డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసుల వెల్లడి
- సోషల్ మీడియా వార్తలను నమ్మొద్దని సూచన



సంగారెడ్డి,ఫిబ్రవరి23 : కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు డ్రైవర్ ఆకాశ్‌పై కేసు నమోదు చేసినట్లు సంగారెడ్డి జిల్లా పోలీసులు తెలిపారు. కారు ప్రమాదం ఘటనపై లాస్య నందిత సోదరి నివేదిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. డ్రైవర్ ఆకాశ్‌పై 304ఏ సెక్షన్ కింద పటాన్‌చెరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడిపాడని లాస్య సోదరి నివేదిత తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతి వేగంగా కారు నడిపి లాస్య మృతికి కారణమయ్యాడని ఆమె అన్నారు. ఈ ప్రమాద ఘటనపై సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో లాస్య నందితతో పాటు ఆమె డ్రైవర్ ఆకాశ్(24) ఉన్నాడు. సదాశివపేటలోని దర్గాకు వెళ్లేందుకు ఎమ్మెల్యే లాస్య నందిత తన ఇంటి నుంచి శుక్రవారం తెల్లవారుజామున బయల్దేరారు. తెల్లవారుజామున 4:58 గంటల సమయంలో శామీర్‌పేట టోల్ ప్లాజా వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి ప్రవేశించారు. సుల్తాన్ పూర్ ఎగ్జిట్ సమీపంలో ఉదయం 5:30 గంటల సమయంలో ముందు వెళ్తున్న వాహనాన్ని ఎమ్మెల్యే కారు ఢీకొట్టింది. దీంతో కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో లాస్య నందిత బతికే ఉన్నారు. ఆస్పత్రికి తరలిస్తుండగాప్రాణాలుకోల్పోయారు.పీఏఆకాశ్ ఎడమకాలు విరిగిపోయింది. అతను శ్రీకర ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నారని ఏఎస్పీ సంజీవ రావు తెలిపారు. ఇది రోడ్డు ప్రమాదమే అని పోలీసులు తేల్చారు.ఎమ్మెల్యే లాస్య కారు ప్రమాదం.. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగిందని.. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని స్పష్టం చేశారు తెల్లవారుజామున ఎమ్మెల్యే లాస్య ఇంటి నుంచి బయలుదేరినట్లు వివరించారాయన. ఆ తర్వాత 4 గంటల 58 నిమిషాలకు ఎమ్మెల్యే లాస్య కారు.. శామీర్ పేట టోల్ ప్లాజా క్రాస్ చేసినట్లు రికార్డ్ ఉందని.. అక్కడే ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కినట్లు వెల్లడించారు. అక్కడి నుంచి సుల్తాన్ పూర్ ఎగ్జిట్ సమీపంలో.. ఉదయం 5 గంటల 38 నిమిషాలకు ముందు వెళ్తున్న వాహనాన్ని ఎమ్మెల్యే లాస్య కారు ఢీకొన్నదని.. ఆ వెంటనే పక్కనే ఉన్న రైలింగ్ ను వేగంగా ఢీకొట్టినట్లు స్పష్టం చేశారు. ప్రమాదంలో డ్రైవర్ ఆకాష్ నిర్ల క్ష్యం, అతి వేగం వల్లే ఈ యాక్సిడెంట్ జరిగిందని.. ఈ ప్రమా దంలో ఎలాంటి కుట్రలు, అనుమానాలు లేవని వెల్లడించారు అడిషినల్ ఎస్పీ సంజీవరావు. ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మె ల్యేను సమీపం లోని ఆస్పత్రికి తీసుకెళ్లారని.. అప్పటికే ఆమె మరణించినట్లు డాక్టర్లు తెలిపినట్లు వివరించారు. సోషల్ మీడి యాలో వస్తున్న కొన్ని పోస్టులను ఎవరూ నమ్మొద్దని స్పష్టం చేశారు.

# లాస్యనందితకు సిఎం రేవంత్ నివాళి

**భౌతికకాయం వద్ద పుష్పాంజలి**


**కుటుంబ సభ్యులకు ఓదార్పు**

**అధికార లాంఛనాలతో ముగిసిన అంత్యక్రియలు**



హైదరాబాద్,ఫిబ్రవరి23 : ఓఆర్ఆర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత భౌతిక కాయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. లాస్య నందిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీఎంతో పాటుగా మంత్రులు పొం గులేటి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లాస్య నందిత భౌతి కకాయానికి నివాళులర్పించారు. యువ ఎమ్మెల్యే ప్రమాదంలో మరణిం చడం దురదృష్టకరమని అన్నారు. ఏడాదిలోపే సాయన్న, ఆమె కుమార్తె మరణించడం జీర్ణించుకోలేని విషయమని అన్నారు. శుక్రవారం తెల్లవారు జామున కారు ప్రమాదంలో లాస్య నందిత మృతి చెందిన విషయం తెలిసిందే. తలకు బలమైన గాయం, ఇంటర్నల్ బ్లీడింగ్ వల్లే లాస్య నందిత చనిపోయినట్టు పోస్టుమార్టం చేసిన వైద్యులు తెలిపారు. తరవాత లాస్యనందిత అంతిమయాత్ర ప్రారంభం కాగా బీఆర్ఎస్ నా య కులు భారీగా చేరుకున్నారు. మారేడుపల్లిలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.బీఆర్ఎస్ అధినేతకేసీఆర్.. లాస్య నంది త పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లాస్య నందిత అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరిగాయి. ఇంటి నుంచి మారేడ్ పల్లి శ్మశాన వాటిక వరకు అంతిమయాత్ర సాగింది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, నియోజకవర్గం ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొని.. లాస్యకు తుది వీడ్కోలు పలికారు. ఇంటి నుంచి బయలుదేరిన అంతిమయాత్రలో.. మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, మరో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు.. లాస్య పాడె మోశారు. అభిమానులు ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. లాస్య అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే లాస్య మరణం వార్త తెలిసినప్పటి నుంచి హరీశ్ రావుతోపాటు ఇతర నేతలు అన్నీ దగ్గరుండి చేశారు. పటాన్ చెరు ఆస్పత్రి నుంచి ఉస్మానియాకు రావటం.. పోస్టుమార్టం.. ఆ తర్వాత ఇంటికి తీసుకురావటం.. అంతిమ యాత్ర, అంత్యక్రియలు వరకు దగ్గరుండి పర్యవేక్షించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# ముందువెళుతున్న వాహనాన్ని ఢీకొన్న ఎమ్మెల్యే కారు



**ప్రమాద సమయంలో గాయపడ్డ లాస్యనందిత**

**ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి: పోలీసులు**

సంగారెడ్డి,ఫిబ్రవరి23 : కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఘటనపై పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. పటాన్‌చెరు పోలీసు స్టేషన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై లాస్య నందిత కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాద ఘటనపై సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో లాస్య నందితతో పాటు ఆమె పీఏ ఆకాశ్(24) ఉన్నాడు. సదాశివపేటలోని దర్గాకు వెళ్లేందుకు ఎమ్మెల్యే లాస్య నందిత తన ఇంటి నుంచి శుక్రవారం తెల్లవారు జామున బయల్దేరారు. తెల్లవారుజామున 4:58 గంటల సమయంలో శామీర్‌పేట టోల్ ప్లాజా వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి ప్రవేశించారు. సుల్తాన్‌పూర్ ఎగ్జిట్ సమీపంలో ఉదయం 5:30 గంటల సమయంలో ముందు వెళ్తున్న వాహనాన్ని ఎమ్మెల్యే కారు ఢీకొట్టింది. దీంతో కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో లాస్య నందిత బతికే ఉన్నారు. ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. పీఏ ఆకాశ్ ఎడమకాలు విరిగిపోయింది. అతను శ్రీకర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఏఎస్పీ సంజీవ రావు తెలిపారు. ఇది రోడ్డు ప్రమాదమే అని పోలీసులు తేల్చారు.

# మరో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

మెజార్టీతో విజయం సాధించారు. అంతలోనే ఆమె మృత్యు ఒడిని చేరడం అందరినీ కలచివేసింది. ఈ ఘటనతో బిఆర్ఎస్ సమా అధికార, విపక్ష బిజెపి నేతలు కూడా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. లాస్యనందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నందిత తండ్రి సాయన్నతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. లాస్య నందిత మృతిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అతి పిన్న వయసులో ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందారని.. రోడ్డు ప్రమాదంలో అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం తెల్లవారుజామున ఓఆర్ఆర్ వద్ద కారు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే.

అయితే, ఆమెను ఇటీవల కాలంలో వరుస ప్రమాదాలు వెంటాడాయి. 2 ప్రమాదాల్లో ఆమె బయటపడినా.. మూడోసారి ప్రమాదంలో మృత్యువు కబళించింది. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం 2023, డిసెంబర్ 24న బోయిన్పల్లి వద్ద ఆమె లిఫ్ట్ లో చిక్కుకున్నారు. అక్కడ వీఆర్ ఆస్పత్రి వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ముగిసిన అనంతరం లిఫ్ట్ లో కిందకు దిగుతుండగా అందులో చిక్కుకున్నారు. చాలామంది లిఫ్ట్ లోకి వెళ్లడంతో కొద్దిసేపటికి డోర్ తెరుచుకోలేదు. దీంతో లాస్య నందితతో పాటు పలువురు దాదాపు 3 గంటలు అందులోనే చిక్కుకుని ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో ఆస్పత్రి సిబ్బంది లిఫ్ట్ డోర్ బద్దలుకొట్టి ఆమెను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత ఫిబ్రవరి 13న నల్గొండలో బీఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభలో లాస్య నందిత పాల్గొన్నారు. సభ అనంతరం తిరిగి హైదరాబాద్ వస్తుండగా నార్కట్పల్లి సమీపంలోని చర్లపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. అదే వేగంతో వెళ్లి ట్రాఫిక్ నియంత్రిస్తున్న హోంగార్డులను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే తలకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఓ హోంగార్డు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో హోంగార్డుకు గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో కారులో లాస్య నందితతో పాటు ఆమె సోదరి, ఇద్దరు గన్ మెన్లు ఉన్నారు. ప్రమాదం జరిగిన అనంతరం ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న లాస్య నందిత తన సోదరితో కలిసి మరో కారులో హైదరాబాద్ చేరుకున్నారు. నల్గొండ ప్రమాదం జరిగిన 10 రోజుల తర్వాత శుక్రవారం లాస్య నందితను మరో కారు ప్రమాదం రూపంలో మృత్యువు వెంటాడింది. గత ప్రమాదం తర్వాత ఆమె కొత్త కారు కొన్నట్లు సమాచారం. గురువారం సదాశివపేటలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన లాస్య నందిత తిరిగి వస్తుండగా శుక్రవారం తెల్లవారు జామున పటాన్ చెరు ఓఆర్ఆర్ సమీపంలో రెయిలింగ్ ను ఢీకొని ప్రాణాలు కోల్పోయారు.

ఈ ప్రమాదంలో ఆమె పీఏ, డ్రైవర్ అయిన ఆకాశ్ తీవ్రంగా గాయపడగా.. అతన్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నిద్రమత్తు, అతి వేగమే కారు ప్రమాదానికి కారణంగా పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. దివంగత నేత సాయన్న కుమార్తె లాస్య నందిత. 1987లో హైదరాబాద్ లో ఆమె జన్మించారు. కంప్యూటర్ సైన్స్ లో బీటెక్ పూర్తి చేశారు. గతేడాది, ఫిబ్రవరి 19న లాస్య నందిత తండ్రి సాయన్న మృతి చెందారు.

## పెళ్ళి కోసం టివి యాంకర్ కిడ్నాప్

- యువతని అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి23 : ఓ టీవీ ఛానల్ మేల్ యాంకర్‌ను కిడ్నాప్ చేసిన యువతిని ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. అతడిని పెళ్లి చేసుకోవాలన్న ఆశతో కిడ్నాప్‌నకు పాల్పడినట్టు గుర్తించారు. ఫిబ్రవరి 10వ తేదీ అర్ధరాత్రి ఐదుగురు వ్యక్తులు ప్రణవ్‌ను కిడ్నాప్ చేసి ఓ గదిలో బంధించారు. తనను పెళ్లి చేసుకోవాలంటూ సదరు యువతి యాంకర్‌ను ఒత్తిడి చేసింది. 11వ తేదీ ఉదయం నిందితురాలి బారి నుంచి తప్పించుకున్న బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు యువతే కిడ్నాప్ చేయించినట్టు గుర్తించారు. డిజిటల్ మార్కెటింగ్ బిజినెస్ చేస్తున్న ఆమె ఓ మ్యాట్రిమోనీ సైట్‌లో ప్రణవ్ ఫొటోలు చూసి ఇష్టపడింది. ఎలాగైనా అతన్నే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకొని కిడ్నాప్ చేసి డిమాండ్ చేసింది. ఉప్పల్ పోలీసులు నిందితురాలిని అరెస్టు చేసి కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. మ్యాట్రిమొనీ సైట్‌లో ప్రణవ్ ఫొటోతో చైతన్యరెడ్డి అనే యువకుడు ఆమెతో చాటింగ్ చేసినట్టు పోలీసులు గుర్తించారు.

## కాల్పుల్లో మరణించిన రైతు కుటుంబానికి కోటి పరిహారం

- యువకుడి చెల్లెలుకు ప్రభుత్వ ఉద్యోగం
- పంజాబ్ సిఎం భగవంత్ సింగ్ మాన్ ప్రకటన

చండీఘడ్,ఫిబ్రవరి23 : పోలీస్ కాల్పుల్లో మరణించిన యువరైతు కుటుంబబానికి కోటి రూపాయల పరిహారాన్ని అందిస్తామని పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్ కీలక ప్రకటన చేశారు. కన్నౌరి బోర్డర్ వద్ద జరిగిన కాల్పుల్లో మృతిచెందిన రైతు శుభ్‌కరణ్ సింగ్ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, అతని సోదరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. బటిండాకు చెందిన శుభ్‌కరణ్ సింగ్ (21) అనే యువ రైతు బుధవారం పంజాబ్-హర్యానా సరిహద్దులోని ఖనౌరీ సరిహద్దు పాయింట్ వద్ద పోలీసులతో జరిగిన ఘర్షణల్లో మరణించాడు. శుభ్‌కరణ్ మృతికి కారణమైన పోలీసుపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు పంజాబ్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. శుభకరన్ సింగ్ రబ్బరు బులెట్ తగిలి ఆస్పత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందాడని పాటియాలా రేంజ్ డిఐజీ తెలిపారు. ఖనౌరీ, శంభు సరిహద్దు క్రాసింగ్ వద్ద హర్యానా పోలీసులు రైతుల మార్చ్ అడ్డుకునేందుకు భాష్ప వాయువు షెల్స్ ప్రయోగించడంతో మొత్తం 26 మంది రైతులు గాయాపడ్డారని పంజాబ్ అధికారులు తెలిపారు. యువ రైతు మరణించడంతో రైతులు ఢిల్లీ ఛలో మార్చ్ ను రెండు రోజుల పాటువాయిదా వేశారు. తదుపరి కార్యచరణపై చర్చించేందుకు రైతులు సమావేశం కానున్నారు. పంటలకు ఎంఎస్పీకి చట్టబద్ధత, రైతులపై కేసుల ఎత్తివేత, ఇతర డిమాండ్లతో రైతులు చేపట్టిన ఢిల్లీ చలో మార్చ్ కు ఎస్ కేఎమ్, కిసాన్ మజ్దూర్ సంఘ్ నాయకత్వం వహిస్తున్నాయి.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

## మంచి పాత్రలు వస్తే మళ్లీ నటిస్తా

**మన్మథుడు హీరోయిన్ అన్షు**



తాగితే కదా నచ్చుతుందో లేదో తెలిసేది'... ఈ డైలాగ్ వినగానే 'మన్మథుడు' చిత్రం ఎలాగైతే గుర్తొస్తుందో అమాయకంగా ఆ డైలాగ్ చెప్పిన అన్షు కూడా అంతే గుర్తొస్తుంది. మన్మథుడు చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన ఈ బ్యూటీ ప్రభాస్‌తో 'రాఘవేంద్ర' చిత్రంలో నటించింది. తమిళంలో రెండు చిత్రాల్లో గెస్ట్ అపీయరెన్స్ లో కనిపించి మెప్పించింది. హీరోయిన్ గా నటించించి రెండు చిత్రాల్లోనే అయినా యువత మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఆ తర్వాత ఆమె ఏ సినిమాలోనూ కనిపించలేదు. సచిన్ సగ్గర్ ను పెళ్లి చేసుకుని స్థిరపడింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఆమె మీడియా ముందుకొచ్చింది. తాజాగా ఓ తెలుగు మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సడెన్ గా సినిమాలు ఎందుకు వదిలేయాల్సి వచ్చిందో కారణాలను చెప్పింది. 'ఇంగ్లండ్‌లో పుట్టి పెరిగినప్పటికీ.. మా పూర్వీకులు భారతీయులే. 16 ఏళ్ల వయసులో ఇండియా వచ్చాను. అప్పుడే మన్మథుడు సినిమాలో ఆఫర్ వచ్చింది, దీంతో నా కల నిజమైనట్టు అనిపించింది. అయితే సినిమాల్లో యాక్టివ్ కావాలనుకున్నా. కానీ చిన్న వయసు కావడంతో చదువుపై కూడా దృష్టి పెట్టాలనుకున్నా. కానీ మంచి అవకాశాలు రావడంతో సినిమాల్లో ఉండాల్సి వచ్చింది. ఇప్పుడంటే పీఆర్ టీమ్‌లు వున్నాయి. కానీ అప్పుడు నాన్నే నా వెంట ఉండేవారు. ఎక్కడికి వెళ్లాలన్నా నాన్న పర్మిషన్ తీసుకోవాల్సి వచ్చేది. కథలు చెప్పడానికి ఎవరైనా వచ్చినా వాళ్లు ముందుగా నాన్ననే కలవాల్సి వచ్చేది. నేను తెలుగులో నటించిన రెండు సినిమాల్లోనూ సెకెండ్ హీరోయిన్ గానే చేశా. రెంటింటిలోనూ నా పాత్ర చనిపోతుంది. ఈ సినిమాలు చూసి మరో రెండు మూడు చిత్రాల్లో అలాంటి రోల్స్‌నే ఆఫర్ చేశారు. ఆ తరహా పాత్రలు చేయడం కన్నా ఖాళీగా ఉంటే బెటర్ అనిపించి సినిమాల్ని వదిలేశా' అని అన్నారు. ప్రస్తుతం తనకు నచ్చే క్యారెక్టర్ ఆఫర్ చేస్తే మళ్లీ సినిమాల్లో నటిస్తా అని ఆమె తెలిపారు.

## మళ్లీ వేగం పుంజుకున్న గేమ్ ఛేంజర్ షూటింగ్




మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా కోలీవుడ్ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. 'ఆర్ఆర్ఆర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత రామ్‌చరణ్ నటిస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో శరవేగంగా జరుపుకుంటుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ సంబంధించి రామ్‌చరణ్, నవీన్‌చంద్రపై ఓ యాక్షన్ బ్లాక్‌ని చిత్రీకరిస్తునట్లు సమాచారం. ఇక ఈ షెడ్యూల్ మార్చి 2 వరకు జరగనుంది. ఓ సాధారణ యువకుడు అసాధారణ నాయకుడిగా ఎదిగిన వైనాన్ని ఆవిష్కరిస్తూ చక్కటి సామాజిక సందేశంతో దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని చెబుతున్నారు. ఈ సినిమాలో తండ్రీకొడుకులుగా రామ్‌చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారు. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కైరా అద్వానీ కథానాయికగా నటిస్తోంది. అరవింద్ స్వామి, ఎస్‌జే సూర్య, సురేష్ గోపి, ఈషా గుప్తా, అంజలి, శ్రీకాంత్, జయరామ్, సునీల్, హ్యారీ జోష్ మరియు నవీన్ చంద్ర ఈ సినిమాలో కీలక పాత్రలలో కనిపించనున్నారు.

## ముగిసిన తొలిరోజు ఆట..

**సెంచరీతో చెలరేగిన జో రూట్.. 3 వికెట్లతో మెరిసిన ఆకాశ్ దీప్**

రాంచీ టెస్టులో తొలిరోజు ఆట ముగిసింది. దీంతో ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 7 వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది. జో రూట్ తన 31వ టెస్టు సెంచరీని సాధించిన తర్వాత ఆలీ రాబిన్సన్‌తో కలిసి నాటౌట్‌గా నిలిచాడు. జో రూట్ 106 పరుగులు చేశాడు. భారత్ తరపున అరంగేట్రం ఆడుతున్న ఆకాశ్ దీప్ 3 వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు తీయగా, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ చెరో వికెట్ తీశారు. ఇంగ్లండ్ టాప్-3 బ్యాట్స్‌మెన్ 57 పరుగులకే పెవిలియన్‌కు చేరుకున్నారు. ఆ తరువాత, జానీ బెయిర్‌స్టో కొద్దిసేపు ఆకట్టుకున్నారు. కానీ రవి అశ్విన్ బంతిని కొనసాగించాడు. ఇంగ్లిష్ బ్యాట్స్‌మెన్‌లు నిర్ణీత వ్యవధిలో పెవిలియన్‌కు చేరుకున్నారు. మరోవైపు జో రూట్ గట్టిగా నిలబడ్డాడు. బెన్ ఫాక్స్‌తో పాటు, జో రూట్ లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌తో ఉపయోగకరమైన భాగస్వామ్యాలు చేసి జట్టు స్కోరును గౌరవప్రదమైన స్కోరుకు తీసుకెళ్లాడు. గ్లండ్‌లో ఓపెనర్ జాక్ క్రౌలీ 42 పరుగులు చేశాడు. అదే సమయంలో బెన్ డకెట్ 11 పరుగులు చేసి వెనుదిరిగాడు. ఆలీ పోప్ తన ఖాతాను తెరవలేకపోయాడు. జానీ బెయిర్‌స్టో 38 పరుగులు చేశాడు. ఇంగ్లిష్ కెప్టెన్ బెన్ స్టోక్స్ 3 పరుగుల వద్ద రవీంద్ర జడేజాకు బలయ్యాడు. బెన్ ఫాక్స్ 47 పరుగులతో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. టామ్ హార్ట్లీ 13 పరుగులు చేశాడు. భారత బౌలర్ల గురించి మాట్లాడితే, ఆకాష్ దీప్ తన అరంగేట్రం టెస్ట్‌లో అద్భుతమైన బౌలింగ్‌ను ప్రదర్శించాడు. ఆకాశ్ దీప్ ఇంగ్లండ్ టాప్-3 బ్యాట్స్ మెన్స్‌ను తన బలిపశువులను చేసుకున్నాడు. మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు అందుకున్నాడు. రవి అశ్విన్, రవీంద్ర జడేజాలు ఒక్కొక్క వికెట్ సాధించారు. కాగా, కుల్దీప్ యాదవ్ వికెట్లు తీయడంలో విఫలమయ్యాడు.

# తెలుగులో పట్టుకోసం జాన్వీ యత్నం



గత కొన్నేళ్లలో టాలీవుడ్ మార్కెట్ కూడా విపరీతంగా పెరిగింది. దీంతో బాలీవుడ్‌లోని స్టార్ హీరోయిన్లు మాత్రమే కాదు.. యంగ్ హీరోయిన్లు సైతం తెలుగులో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఏదైనా ఆఫర్ వస్తే కాదనుకుండా ఓకే చెప్పేస్తున్నారు. అలాగే జాన్వీ కపూర్ కూడా ఎన్‌టీఆర్ సరసన నటించనున్న 'దేవర'తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుంది. ఇప్పటికే ఈ మూవీ నుండి తన ఫస్ట్ లుక్ కూడా విడుదల చేశారు మేకర్స్. 'దేవర'లో తను హీరోయిన్‌గా నటిస్తుందని అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుండి ప్రతీ ఇంటర్వ్యూలో తనకు ఈ సినిమాకు సంబంధించిన ప్రశ్నలే ఎదురవుతున్నాయి. ఇక తాజాగా పాల్గొన్న ఇంటర్వ్యూలో తెలుగు నేర్చుకోవడంపై జాన్వీ స్పందించింది. దేవర' చిత్రంలో జాన్వీ కపూర్.. తంగమ్ అనే పాత్రలో కనిపించనుంది. పల్లెటూరి పిల్లగా, అచ్చమైన తెలుగమ్మాయిగా జాన్వీ ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. తాజాగా పాల్గొన్న ఒక ఇంటర్వ్యూలో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని విశేషాలను పంచుకుంది ఈ భామ. 'నేనెప్పుడూ తెలుగు నేర్చుకోలేదు. ఆ విషయంలో ఇప్పటికీ సిగ్గుపడుతున్నాను. మామూలుగా వింటుంటే అర్థం చేసుకోగలను. కానీ మాట్లాడలేను. నేను బాధపడే విషయాల్లో అది కూడా ఒకటి. ఇలా నేర్చుకోవాలి అనే ఆలోచన నాలో చాలాకాలంగా లేదు. కానీ దేవర టీమ్ మాత్రం చాలా ఓపికగా నాకు సహాయపడుతున్నారు. వారంతా పెద్ద స్టార్స్‌తో పనిచేస్తున్నా కూడా నా డైలాగుల విషయంలో నాకు సాయం చేయడం కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు' అని 'దేవర' టీమ్ చేస్తున్న సాయం గురించి చెప్పుకొచ్చింది జాన్వీ కపూర్. ఎన్‌టీఆర్‌తో చేస్తున్న 'దేవర' విడుదల అవ్వకముందే సూర్య, రామ్ చరణ్ లాంటి స్టార్లతో కూడా జాన్వీ నటించనుందని తన తండ్రి బోనీ కపూర్.. ఒక ఇంటర్వ్యూలో ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్ అంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కూడా జాన్వీ స్పందించింది. 'మా నాన్న వెళ్లి ఏదో అనౌన్స్‌మెంట్ ఇచ్చేశారు. ఆయన ఏం చెప్పారో కూడా నాకు సరిగ్గా తెలియదు. నాన్న నాతో గానీ, నిర్మాతలతో గానీ ఏమీ మాట్లాడలేదని నేను కచ్చితంగా చెప్పగలను. అప్పుడప్పుడు కేవలం షూటింగ్స్ మాత్రమే చేసుకుంటూ ఏ అనౌన్స్‌మెంట్, క్లారిటీ లాంటివి లేని ప్రపంచంలోకి వెళ్లిపోతే బాగుంటుంది అనిపిస్తుంది' అని బోనీ కపూర్ ఇచ్చిన ప్రకటన గురించి వ్యాఖ్యలు చేసింది. హిందీలో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో దూసుకుపోతున్న సమయంలోనే జాన్వీ కపూర్‌కు టాలీవుడ్ నుండి పిలుపు వచ్చింది. ఎన్‌టీఆర్‌తో చేస్తున్న 'దేవర' విడుదల అయితే తనకు టాలీవుడ్‌లో కూడా గుర్తింపు వస్తుందని ఎదురుచూస్తున్న జాన్వీకి ప్రతీసారి నిరాశే ఎదురవుతోంది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ వెళు_ంది. ఇప్పుడు ఏకంగా ఈ మూవీ రిలీజ్ ఆరు నెలలు పోస్ట్‌పోన్ అయ్యింది. దీంతో ఎన్‌టీఆర్ ఫ్యాన్స్‌తో పాటు జాన్వీ ఫ్యాన్స్ కూడా ఫీల్ అవుతున్నారు. ప్రస్తుతం జాన్వీ చేతిలో మూడు హిందీ చిత్రాలు ఉండగా.. అవన్నీ ఈ ఏడాదిలో విడుదలకు సిద్ధమవుతున్నాయి. వాటితో పాటు 'దేవర' కూడా ఇదే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కథా,కథనంలో బలం లేని సుందరం మాస్టారు చిత్రం




ఏ సినిమా కయినా కథలో బలం ఉండాలి. కథనంలో పట్టు ఉండాలి. అప్పుడు చిన్న సినిమా అయినా ప్రేక్షకులు ఆదరిస్తారు. ప్రముఖ నటుడు రవితేజ నిర్మాణ సంస్థను ప్రారంభించి కొత్తవాళ్ళకి ప్రోత్సాహం ఇస్తూ, చిన్న సినిమాలను తీస్తున్నారు. ఇప్పుడు 'సుందరం మాస్టర్' అనే సినిమాతో కళ్యాణ్ సంతోష్ అనే కొత్త దర్శకుడిని పరిచయం చేశారు. హాస్య నటుడిగా పలు చిత్రాలలో నటించిన హర్ష చెముడు ఈ సినిమాతో కథానాయకుడిగా పరిచయం అయ్యారు. ఈ సినిమాకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు, దివ్య శ్రీపాద కథానాయకురాలు. సుందరం (హర్షవర్ధన్) ఒక ప్రభుత్వ కళాశాలలో సోషల్ టీచర్ గా పనిచేస్తూ ఉంటాడు. అతనికి కట్నం మీద ఆశ ఎక్కువ, అందుకని ఎవరు ఎక్కువ కట్నం ఇస్తారా అని పెళ్లి ప్రయత్నాల్లో ఉంటాడు. ఆ ప్రాంత ఎమ్మెల్యే (హర్షవర్ధన్)కి మిరియాలమెట్ట గ్రామం నుండి తమ వూరికి ఒక ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిని పంపించమని లేఖ వస్తుంది. మిరియాల మెట్ట అనే గ్రామ ప్రజలు బయట ప్రపంచంతో సంబంధం లేకుండా వుంటారు, ఆ గ్రామంలోకి బయట వాళ్ళకి కూడా ప్రవేశం లేదు. కానీ ఆ గ్రామంలో ఒక విలువైన వస్తువు ఏదో ఉందని, ఆ వస్తువుని కనిపెట్టి ఆ గ్రామాన్ని తన నియోజకవర్గంలో కలిపేయాలని ఎమ్మెల్యే సుందరాన్ని కోరతాడు. దానితో తనకి పేరొస్తుందని, సుందరాన్ని డిఈఓ గా ప్రమోషన్ కూడా ఇస్తానని ఎమ్మెల్యే మాట ఇస్తాడు. ప్రొమోషన్ వస్తే కట్నంగా ఇంకా ఎక్కువ డబ్బు రాబట్టవచ్చు అని సుందరం కూడా ఆ గ్రామానికి వెళ్ళడానికి ఒప్పుకుంటాడు. సుందరం ఇంగ్లీష్ టీచర్ గా మిరియాల మెట్ట గ్రామంలో అడుగుపెడతాడు. కానీ అతనికి ఆశ్చర్యంగొలిపే విషయం ఏంటంటే, అక్కడ ఆ గ్రామస్థులు అందరూ సుందరం మాస్టర్ కన్నా చక్కగా ఇంగ్లీష్ మాట్లాడుతూ వుంటారు. సుందరంకి ఇంగ్లీష్ సరిగ్గా రాదనీ అతనికే ఒక పరీక్ష పెడతారు. ఆ పరీక్షలో ఫెయిలైతే ఉరితీత అని చెప్తారు. మరి ఆ పరీక్షలో సుందరం సఫలం అయ్యాడా, విఫలం అయ్యాడా, ఇంతకీ ఆ వూర్లో వున్నా విలువైన వస్తువు ఏంటి? అది సుందరం కనిపెట్టాడా? అతనికి ప్రమోషన్ వచ్చిందా? ఇంతకీ అతని పెళ్లి సంగతి ఏమైంది? ఇవన్నీ తెలియాలంటే 'సుందరం మాస్టర్' సినిమా చూడాల్సిందే. హర్ష చెముడు కథానాయకుడిగా సినిమా అనగానే వినోదాత్మకంగా ఉంటుందని అనుకొనన్న వారికి తీవ్ర నిరాశ తప్పదు. వినోదాత్మకంగా కానీ, ఇటు ఏదైనా కథాబలం వున్న సినిమాగా కానీ తెరకెక్కించలేదు. అసలు ఈ సినిమా ద్వారా దర్శకుడు ఏమి చెప్పాలనుకున్నాడో కూడా అది చెప్పలేకపోయాడు. కథ సరిగా లేకుండా కేవలం రెండు గంటలకి పైగా ఎదో అక్కడక్కడా కొన్ని హాస్య సన్నివేశాలు పెట్టి సినిమా నడిపిద్దాం అన్న రీతిలో సినిమా సాగింది. నటీనటుల విషయానికి వస్తే హర్ష చెముడు తన పాత్రకి తగిన న్యాయం చేసాడు. అక్కడక్కడా హాస్యం పండించాడు. దివ్య శ్రీపాద కథానాయకురాలిగా బాగుంది, కానీ ఆమెకి పెద్దగా ప్రాధాన్యం లేని పాత్ర ఇచ్చారు. హర్షవర్ధన్ ఎమ్మెల్యేగా, అతని పీఏ గా భద్రం పరవాలేదనిపించారు. ఇక మిగతా నటీనటులందరూ తమ పాత్రల పరిధి మేరకు చేశారు. ఛాయాగ్రహణం పరవాలేదు, సంగీతం బాగుంది. మాటలు ఆలోచనాపరంగా వున్నాయి, కొంచెం వేదాంత ధోరణిలో కూడా వున్నాయి. రవితేజ లాంటి సీనియర్ నటుడు ఈ సినిమా ఎలా నమ్మి నిర్మాతగా ఒప్పుకున్నారో ఆయనకే తెలియాలి.

# రవిచంద్రన్ సరికొత్త అశ్విన్ రికార్డు!

**టీమిండియా వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అరుదైన రికార్డు ఖాతాలో వేసుకున్నాడు.**



ఇంగ్లండ్‌పై టెస్టుల్లో 100 వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. రాంచీ వేదికగా భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో యాష్ ఈ ఘనత సాధించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 21వ ఓవర్ రెండో బంతికి స్టార్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టోను అశ్విన్ ఔట్ చేశాడు. దీంతో ఇంగ్లండ్‌పై టెస్టుల్లో 100 వికెట్ల మార్క్ అందుకున్నాడు. భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య టెస్టుల్లో 100 వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్ రికార్డుల్లో నిలిచాడు. యాష్ కంటే ముందు జేమ్స్ అండర్సన్ ఈ ఫీట్ అందుకున్నాడు. భారత జట్టుపై టెస్టుల్లో జిమ్మీ 139 వికెట్లు తీశాడు. అండర్సన్ 35 మ్యాచ్‌ల్లో 100 వికెట్స్ తీయగా.. యాష్ 23 మ్యాచ్‌ల్లోనే ఈ మార్క్ అందుకున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లోనే టెస్టుల్లో 500 వికెట్ల మైలురాయిని అశ్విన్ అందుకున్న విషయం తెలిసిందే. రవిచంద్రన్ అశ్విన్ మరో అరుదైన రికార్డు సాధించాడు.టెస్టు ఫార్మాట్లో ఒకే ప్రత్యర్థిపై 1000 పరుగులు, 100 వికెట్లు తీసిన క్రికెటర్‌గా నిలిచాడు. తరపున ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. అశ్విన్ కంటే ముందు జార్జ్ జిఫెన్ (ఇంగ్లండ్‌పై), మోనీ నోబుల్ (ఇంగ్లండ్‌పై), విల్ఫ్రెడ్ రోడ్స్ (ఆస్ట్రేలియాపై), గ్యారీఫీల్డ్ సోబర్స్ (ఇంగ్లండ్‌పై), ఇయాన్ బోతమ్ (ఆస్ట్రేలియాపై), స్టువర్ట్ బ్రాడ్ (ఆస్ట్రేలియాపై) ఈ ఫీట్ నమోదు చేశారు.

## మార్చి 23న సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి మ్యాచ్



క్రికెట్ ప్రేమికులు ఎంతగానో ఎదురుచూసిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 షెడ్యూల్‌ను గురువారం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) విడుదల చేసింది. దేశంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఐపీఎల్ 2024కు సంబంధించిన ఫస్టాఫ్ షెడ్యూల్‌ను మాత్రమే బీసీసీఐ ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత మిగతా షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించనుంది. మార్చి 22న ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభం కానుండగా.. తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు చెన్నైలో తలపడనున్నాయి. తెలుగు టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తొలి మ్యాచ్‌ను మార్చి 23న ఆడనుంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో సన్‌రైజర్స్ ఆడనుంది. ఫస్టాఫ్ షెడ్యూల్ ప్రకారం.. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో రెండు మ్యాచ్‌లు మాత్రమే జరగనున్నాయి. మార్చి 27న ముంబై ఇండియన్స్, ఏప్రిల్ 5న చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లను సొంత మైదానంలో సన్‌రైజర్స్ ఆడనుంది. ఇక ఐపీఎల్ 2024 ఫస్టాఫ్ షెడ్యూల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మొత్తం 4 మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో రెండు హోమ్ గ్రౌండ్‌లో, మరో రెండు ఆవలి గ్రౌండ్‌లో ఆడనుంది. ఫస్టాఫ్ షెడ్యూల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ తలపడనుంది.

సన్‌రైజర్స్ హైదరాబాద్ షెడ్యూల్: మార్చి 23 - కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ హైదరాబాద్ - కోల్‌కతా (రాత్రి 7.30 గంటలకు), మార్చి 27 - సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబై ఇండియన్స్ - హైదరాబాద్ (రాత్రి 7.30 గంటలకు), మార్చి 31 - గుజరాత్ టైటాన్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ - అహ్మదాబాద్ (రాత్రి 7.30 గంటలకు),ఏప్రిల్ 5 - సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ - హైదరాబాద్ (రాత్రి 7.30 గంటలకు)

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066